జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 24 ఫిబ్రవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 351 | పేజీలు: 12

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనంద

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.praja



### మహా శివరాత్రికి తెలంగాణ ఆర్టీసీ సంసిద్ధం

3 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు

మహా శివరాత్రి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపబోతుంది. ప్రధానంగా శ్రీశైలం మహా క్షేత్రంతో పాటు వేములవాడ, కీసరగుట్ట, వేలాల, కాళేశ్వరం , ఏడుపాయల జాతర, కొమురవెల్లి కి ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వీటితో పాటు భక్తులు

మిగతా1 2లో..

# సహాయక చర్యలకు ఆటంకం

- ఇంకా టన్నెల్‌లోనే 8 మంది
- కొనసాగుతున్న సహాయ చర్యలు
- తీవ్రంగా శ్రమిస్తున్న రెస్క్యూ టీమ్
- ఎప్పటికప్పుడు పరిస్థితులపై అధికారులు సమీక్ష
- టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించిన మంత్రులు
- రెండు కిలోమీటర్లు నీరు, బురదతో టన్నెల్
- పరిస్థితి ఏంటనేది ఇప్పుడే చెప్పలేం




**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సహాయక చర్యల్లో 24 మందితో కూడిన ఇండియన్ ఆర్మీ టీం, రెస్క్యూ టీం, 130 మంది ఎన్డీఆర్ఎఫ్ బృందం, 24 మందితో కూడిన హైడ్రా, సింగరేణి కాలరీస్ నుంచి 24 మందితో రెస్క్యూ టీం, 120 మంది ఎస్‌డీఆర్ ఎఫ్ టీం పాల్గొన్నాయి. సహాయక చర్యలకు ఘటనాస్థలిలో కూలిన మట్టి, నీటితో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఎస్ఎల్‌బీసీ సొరంగం మార్గంలో 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలింది. 13.5 కిలోమీటర్ల వరకు సహాయ బృందాలు వెళ్లాయి. మరో అర కిలోమీటర్ వెళ్లేందుకు మట్టి, నీటితో అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అడ్డంకులను అధిగమించి ఘటనాస్థలికి చేరుకునేందుకు సహాయక బృందాలు యత్నిస్తున్నాయి. 11 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్‌లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెళ్లాయి. 11 కిలోమీటర్ల నుంచి 3 అడుగుల మేర వరకు నీరు నిలిచిపోయి ఉ ందని బృందాలు తెలిపాయి. 11 కిలోమీటర్ల నుంచి 14 కిలోమీటర్ల వరకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది నడుచుకొని వెళ్లారు. ఆ తర్వాత టన్నెల్ బోరింగ్ మిషన్ వద్దకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి.**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద టన్నెల్ కూలిన ప్రదేశం మొత్తం బురదతో నిండిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. టన్నెల్ లో విద్యుత్ సరఫరా లేకపోవడంతో లోపలికి వెళ్లడానికి రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించుకుంటూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. టన్నెల్ కూలిన ప్రాంతానికి నేరుగా వెళ్లడానికి కొండపై నుంచి సొరంగం తీసే యోచన కూడా చేస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు నిరంతరం సహాయకచర్యలకు పర్యవేక్షిస్తున్నారు. ఇద్దరు మంత్రులు టన్నెల్ లోపలికి వెళి కూడా పరిశీలించారు. అయితే టన్నెల్ 12వ కిలోమీటర్ వరకు మాత్రమే రెస్క్యూ సిబ్బంది వెళ్లగలుగుతున్నారు.

మిగతా 12లో..

# స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణ

### ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

### యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

### యాదగిరిగుట్ట ఆలయానికి ఉత్సవ శోభ



శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని ప్రధాన ఆలయ స్వర్ణ విమాన గోపురం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 11:36 గంటలకు మూల నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన సీఎం రేవంత్ రెడ్డి స్వర్ణ దివ్య విమాన గోపురాన్ని స్వామి వారికి అంకితం చేశారు. దీంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ దివ్య విమాన స్వర్ణ గోపురం స్వర్ణ మయంగా మారింది. మహత్తర ఘట్టంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నివాసం నుంచి రోడ్డు మార్గన రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్టకు చేరుకున్నారు. ఆలయ ఈవో, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. మొదటగా గుట్టపైన ఉన్న యాగశాలకు చేరుకుని మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవంలో పాల్గొన్నారు. అక్కడ నుంచి ఆలయ విమాన గోపురంపైకి చేరుకుని బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. వానమామలై పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్‌స్వామి పర్యవేక్షణలో సంప్రోక్షణ, మహా కుంభాభిషేకం ఘట్టం నిర్వహించి,

మిగతా 2లో..



# కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దీనికోసం రేవంత్ ప్రభుత్వం.. అదేశించిన రీతిలో కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం లభించనుంది.. అయితే.. అనుమతులకు ముందు నాణ్యత, ప్రమాణాలపై సెల్ఫ్ సర్టిఫికేషన్ తీసుకోనుంది. ఆయా కంపెనీలు..

మిగతా 12లో..

# మహాకుంభమేళా ఐక్యతకు గుర్తు

- భవిష్యత్ తరాలకు స్ఫూర్తి
- క్యాన్సర్ డేకేర్ కేంద్రాలను ప్రారంభిస్తా
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- బాగేశ్వర్ ధామ్ క్యాన్సర్ ఆస్పత్రికి శంకుస్థాపన



మధ్యప్రదేశ్ లోని ఛతర్‌పూర్ జిల్లాలో బాగేశ్వర్ ధామ్‌ను సందర్శించారు ప్రధాని మోదీ. బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి స్వామి ధీరేంద్ర కృష్ణ శాస్త్రితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమంలో క్యాన్సర్ ఆస్పత్రికి మోదీ శంకుస్థాపన చేశారు. హిందువుల ఐక్యతకు ధీరేంద్ర శాస్త్రి చేస్తున్న కృషని ప్రధాని కొనియాడారు. బాగేశ్వర్ ధామ్ మధ్యప్రదేశ్ లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఉంది. ప్రధాని మోదీ మధ్యాహ్నం 2 గంటలకు ఇక్కడికి చేరుకున్నారు. పండిట్ ధీరేంద్ర కృష్ణ శాస్త్రి ఆయనకు ఆతిథ్యం ఇచ్చారు. దీని తరువాత ధీరేంద్ర శాస్త్రి అతన్ని బాలాజీ ఆలయానికి తీసుకెళ్లారు. ఇక్కడ ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు చేసి, పూలు సమర్పించారు. ఇక్కడి నుండి ప్రధాని మోదీ నేరుగా వేదికపైకి చేరుకున్నారు. ఇక్కడ పండిట్ ధీరేంద్ర శాస్త్రి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఘన స్వాగతం

మిగతా 2లో..

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

### హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ప్రభుత్వంపై 14 నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత
- రాష్ట్రంలో ప్రస్తుతం నిరుద్యోగ సమస్య ఉంది
- సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించి, పలు సమావేశాల్లో

మిగతా 2లో..

### వందశాతం పంచాయితీ పన్నుల వసూలు లక్ష్యం

**స్పెషల్ టీమ్స్‌తో ఇంటి పన్నులకు యత్నం**

కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలో 100 శాతం ఇంటి పన్నుల వసూళ్లపై యంత్రాంగం దృష్టి సారించింది. నిధులు లేక పంచాయితీలు నీరసించడంతో పాటు, అభివృద్ధి ఆగిపోయింది. జిల్లాలో కచ్చితంగా వంద శాతం ఇంటి పన్నులు , ఇతర పన్నులను వసూళ్లు చేస్తాం అని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. ఇప్పటికే 74 శాతం దాటింది. మిగతా 26 శాతాన్ని మార్చి చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. మార్చి మొదటి వారం వరకు పన్నుల వసూళ్లపై సమీక్షించి ఎక్కువగా బకాయిలు ఉన్న పంచాయతీల్లో స్పెషల్ టీమ్స్‌ద్వారా పూర్తి స్థాయిలో కలెక్షన్ చేయిస్తామని అన్నారు. పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్‌అయితే గ్రామాల్లో పనులు చేపట్టానికి వీలుంటుందని వివరించారు. ఇంటి పన్నులు డ్యూ ఉంటే వారి చేత కట్టిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 31కి ఆర్థిక సంవత్సరం ముగింపు ఉ న్న దృష్ట్యా అప్పటి లోగా100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయటం

మిగతా 12లో..

### ఎమ్మెల్యే రాజా సింగ్‌కు బెదిరింపు కాల్స్

**తల నరికేస్తామంటూ హెచ్చరిక**

తెలంగాణకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపుతోంది. గతంలోనూ పాక్, ఆఫ్గనిస్తాన్ కేంద్రంగా ఆయన హత్యకు కుట్ర జరిగిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో రాజా సింగ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. వేరే కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు రాజా సింగ్ హత్యకు కుట్ర పన్నిన నిందితులను అరెస్ట్ చేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు తాజాగా మరోసారి బెదిరింపు కాల్స్

మిగతా 2లో..

# హత్యకు కారణం భూ తగాదాలే

### కేసీఆర్, హరీశ్ రావుకు సంబంధం లేదు

- నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు
- రాజలింగమూర్తి హత్య కేసుపై వీడిన సస్పెన్స్
- ఏడుగురి అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు



రాజలింగమూర్తి హత్య వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో సంబంధం ఉందనే వార్త రాజకీయంగా సంచలనం రేపగా.. అయితే హత్యతో వారికి సంబంధం లేదని పోలీసులు తేల్చి చెప్పారు. భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యకు సంబంధించి పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ప్రాజెక్టులో అవినీతి అక్రమాలపై కేసు వేసిన రాజలింగమూర్తి నాలుగు రోజుల క్రితం హత్య కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ హత్య కేసును పోలీసులు సవాల్‌గా తీసుకుని ముమ్మర దర్యాప్తు చేశారు. కాల్ డేటా ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.

మిగతా 12లో..

# వేగవంతమైన మెట్రో విస్తరణ పనులు



### మారనున్న హైదరాబాద్ రూపురేఖలు

### శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి మెట్రో

### ఎయిర్ పోర్ట్ నుంచి 40 నిమిషాల్లో ఫ్యూచర్ సిటీకి

### 40 కిలోమీటర్లు డీపీఆర్ సిద్ధంచేసే పనుల్లో అధికారులు

హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత దిశగా అడుగులు పడుతున్నాయి. ఇది కాలుష్యరహిత గ్రీన్ సిటీ గా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది ఆయన సంకల్పం. ఇందులో భాగంగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఏండీఏ, టీజీఐఐసీ లతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఫ్యూచర్ సిటీకి

మిగతా 2లో..

### రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోంది

- కాంగ్రెస్ సీఎంకు బీజేపీ రక్షణ కవచం
- బీజేపీలో చేరే సరైన సమయం కోసం సిఎం వెయిటింగ్
- కేంద్రం నిధులు పక్కదారి పట్టించిన సిఎం
- సాక్ష్యాధారాలతో అనేక సార్లు ఫిర్యాదు చేశాం
- ఫిర్యాదు చేసినా కేంద్రం మౌనంగానే ఉ ంటోంది
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలా

మిగతా 2లో..

# సంపాదకీయం

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలిసి రాగా..ప్రధాని మోడీకి మాత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్ది గొప్పో కలిసొచ్చిందని చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారి లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోకసభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోడీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. ఆ తర్వాత 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథీతోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథీ నుంచి బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలీ నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోగా, ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టడంతో వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళన స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్పష్టంగా ఉండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందని దానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

# మహాకుంభమేళా ఐక్యతకు గుర్తు



మొదటిపేజీ తరువాయి..

పలికారు. దీని తరువాత, ప్రధాని మోదీ బటన్‌ను నొక్కడం ద్వారా 'బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్' శంకుస్థాపన చేశారు. రూ. 252 కోట్ల వ్యయంతో క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. ఈ ఆస్పత్రితో ఏడు జిల్లాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన తర్వాత ప్రధాని మోదీ ఇక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బుందేల్‌ఖండి భాషలో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మహాకుంభ్‌పై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు మోదీ. మహాకుంభ్ యువతకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కోట్లాదిమంది కుంభమేళాలో పుణ్యస్నానాలు చేశారన్నారు. కొందరు హిందూ ధర్మాన్ని అవమానించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు "ఈ రోజుల్లో మతాన్ని ఎగతాళి చేసే నాయకుల గుంపు ఒకటి ఉంది" అని ప్రధాని అన్నారు. "వారు హిందువుల విశ్వాసాన్ని ద్వేషించే వ్యక్తులు. వారు మన నమ్మకాలు, సంస్కృతి, దేవాలయాలపై దాడి చేస్తారు. మన పండుగలు, సంప్రదాయాలను దుర్వినియోగం చేస్తారు. జాగ్రత్తగా ఉండండి" అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు 'ధీరేంద్ర శాస్త్రి ప్రజలకు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. ఐక్యత మంత్రాన్ని కూడా ఇస్తున్నారు. ఈ క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించే బాధ్యత తీసుకున్నారు. ఇక నుంచి బాగేశ్వర్ ధామ్‌లో, భజన, ఆహారం, ఆరోగ్యకరమైన జీవితం, ఆశీర్వాదాలు లభిస్తాయి. దీన్ని సంకల్పించిన ధీరేంద్ర శాస్త్రిని అభినందిస్తున్నానని ప్రధాని అన్నారు. హనుమంతుని ఆశీస్సులతో, ఈ విశ్వాస కేంద్రం ఇప్పుడు ఆరోగ్య కేంద్రంగా మారబోతోంది. ఇక్కడ బాగేశ్వర్ ధామ్ క్యాన్సర్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్న ప్రధాని, ఈ సంస్థ 10 ఎకరాల్లో నిర్మించబడుతుందిబీ మొదటి దశలోనే ఇది 100 పడకల సౌకర్యాన్ని కలిగి ఉంటుందన్నారు. దీని వల్ల బుందేల్‌ఖండ్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. 'బానిస మనస్తత్వం' కలిగినవారు విదేశీ శక్తుల మద్దతుతో, భారతదేశ మత, సాంస్కృతిక సంప్రదాయాలపై దాడి చేస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఛత్తార్పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ సైన్స్ రీసెర్చ్ సెంటర్‌కు భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా ఐక్యతకు గుర్తుగా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇప్పటికే కోట్లాది మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసి సంత్‌ల ఆశీస్సులు తీసుకున్నారని చెప్పారు. ఈ ఆధ్యాత్మిక వేడుకను చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతారని ప్రధాని పేర్కొన్నారు. బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాట గురించి మాట్లాడుతూ మహాకుంభ్‌ను మృత్యుకుంభ్‌గా అభివర్ణించారు. దీనితో పెద్ద ఎత్తున వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలోనే మోదీ విపక్ష నేతలపై విరుచుకుపడ్డారు. "హిందూ విశ్వాసాలను ద్వేషించేవారు శతాబ్దాలుగా వివిధ వేషాల్లో జీవిస్తున్నారని" మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'బానిస మనస్తత్వం ఉన్న ఈ వ్యక్తులు మన నమ్మకాలు, దేవాలయాలు, సాధువులు, సంస్కృతి, సంప్రదాయాలపై దాడి చేస్తున్నారు. ఈ వ్యక్తులు మన పండుగలు, సంప్రదాయాలను, నమ్మకాలను విమర్శిస్తున్నారు. ఈ వర్గం మన సమాజాన్ని, ఐక్యతను విచ్ఛిన్నం చేయడమే ఎజెండాగా పనిచేస్తోంది' అని మోదీ అన్నారు. 144 సంవత్సరాల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్ ప్రాముఖ్యాన్ని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. దీనిని విజయవంతం చేయడంలో సఫాయి కార్మికులు, పోలీస్, వైద్య సిబ్బంది గొప్పగా పనిచేశారని ఆయన ప్రశంసించారు. యుగయుగాలుగా హిందూ మఠాలు, ధామాలు, దేవాలయాలు ఆరాధన, విశ్వాస కేంద్రాలుగా, సైన్స్, పరిశోధనలకు ఆలవాలంగా పనిచేస్తున్నాయని మోదీ అన్నారు. 'హిందూ సాధువులు యోగా, సైన్స్ జ్ఞానాన్ని అందించారు. నేడు ప్రపంచం యోగాను అనుసరిస్తోంది. యోగా మన దేశాన్ని గర్వపడేలా చేసింది. మన జెండాను ఎగురవేసింది' అని మోదీ అన్నారు. ప్రధానిగా తాను ఎల్లప్పుడూ 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' అనే సూత్రంలో పనిచేస్తానని, ఇప్పుడు 'సబ్‌కా ఇలాజ్, సబ్‌కా ఆరోగ్య' అనే ప్రతిజ్ఞను కూడా జోడించానని మోదీ అన్నారు. రానున్న మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లో క్యాన్సర్ డేకేర్ కేంద్రాలను ప్రారంభిస్తామని మోదీ అన్నారు.

# వేగవంతమైన మెట్రో విస్తరణ పనులు



మొదటిపేజీ తరువాయి..

అనువుగా గ్రీన్ కారిడార్లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుండి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక ఉండాలన్నది ముఖ్యమంత్రి అభిమతం. ఈ ఆలోచనలు వాస్తవ రూపం దాల్చేందుకు కసరత్తు చేస్తున్నామని, దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న భవిష్యనగరిని కాలుష్యరహిత నగరంగా రూపొందించడంలో, దానికి అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో కారిడార్ సర్వే పనులను మెట్రో ఎండీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎయిర్ పోర్ట్ నుండి మీర్ ఖాన్ పేట్ లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకి అనేక సూచనలు చేశారు. కొంగర కలాన్ దాటిన తరువాత ప్రస్తుతం రోడ్ లేకపోవడం వల్ల కాలినడకన కొండలు, గుట్టలు దాటుకుని ఆయన ఈ క్షేత్ర పర్యటన జరిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుంది. ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పరచబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా బహదూర్ గుడా లో ఉన్న దాదాపు 1000 నుండి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గుడా, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్ లో మెట్రో రైల్ కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని ఆయన తెలిపారు. రావిర్యాల్ ఎగ్జిట్ నుండి ఇప్పటికే నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు దాదాపు 22 కిలోమీటర్లు కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగుడా, మీర్ ఖాన్ పేట్ వరకు హెచ్ఎండీఏ 100 మీటర్లు ( 328 అడుగులు) వెడల్పున నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్లు (72 అడుగులు) మెట్రో రైల్ కి కేటాయించింది. ఈ కేటాయించిన రోడ్ మధ్య స్థలంలో మెట్రో రైల్ కారిడార్ 'ఎట్ గ్రేడ్' (భూ తలంపై) మెట్రోగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ విశాల మైన రోడ్ మధ్య లో అదే లెవెల్ లో మెట్రో రైల్ ఉంటే దానికి ఇరువైపులా మూడు లేన్ల ప్రధాన రహదారి ఉంటుందని, మెట్రోను, ప్రధాన రహదారిని విభజిస్తూ ఆకర్షణీయమైన చెట్లను, గ్రీనరీని అభివృద్ధి చేస్తామని, ప్రధాన రహదారి కి ఇరువైపులా మరల రెండు సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.తన గత అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, డాక్టర్ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఓఆర్ఆర్ నిర్మిస్తున్నప్పుడు ఓఆర్ఆర్ లో అంతర్భాగంగా భవిష్యత్ లో నిర్మించబోయే మెట్రో కి తగినంత స్థలాన్ని కేటాయించాలన్న అప్పటి తన ప్రతిపాదనను డాక్టర్ వైఎస్ఆర్ అంగీకరించి ఓఆర్ఆర్ లో 20 మీటర్లు మెట్రోకి కేటాయించడం జరిగిందని మెట్రో ఎండీ తెలిపారు. అప్పట్లో అనేక మంది ఓఆర్ఆర్, మెట్రో వంటి బృహత్ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితమవుతాయని, అవి ఆచరణ సాధ్యం కాదని అపహాస్యం చేసినా, ఈ రోజు ఓఆర్ఆర్, మెట్రో రెండూ కూడా కార్యరూపం దాల్చాయని అయన చెప్పారు. వీటివల్ల హైదరాబాద్ ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెంది, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షిస్తోందనిబీ ప్రస్తుత ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తున్న మౌలిక వసతుల ప్రాజెక్టులతో హైద్రాబాద్ కు మరింత ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మెట్రో ఎండీ అన్నారు. ఏవిధంగా అయితే ప్రపంచంలో ప్రప్రథమంగా 22 వేల కోట్ల రూపాయలతో మెట్రో మొదటి దశను 69 కిలోమీటర్ల మేర పీపీపీ పద్ధతిన విజయవంతంగా పూర్తి చేశామో, అదే విధంగా ఈ ప్రణాళికలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో కార్యరూపం దాల్చేలా హెచ్ఎండీఏ, టీజీఐఐసి, మెట్రో రైల్ సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తాయని ఆయన అన్నారు. నార్త్ సిటీ లోని మేడ్చల్, శామీర్ పేట్ కారిడార్లతో పాటు, ఈ ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ డీపీఆర్ కూడా ఈ మార్చి నెలాఖరుకు పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి వీటిని సమర్పిస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుంది. ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్త మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు. బహదూర్ గుడాలో ఉన్న దాదాపు 1000 నుండి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గుడా, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్ లో మెట్రో రైల్ కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని ఆయన తెలిపారు.

# స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణ

మొదటిపేజీ తరువాయి..

బంగారు విమాన గోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు. బంగారంతో మెరిసిపోతున్న యాదగిరిగుట్ట స్వర్ణ దివ్య విమాన గోపురం మహోజ్జ్వలంగా, దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం స్వర్ణ విమాన గోపురం 50.5 అడుగులఎత్తులో, సుమారు 10,759 వేల ఎస్ఎఫ్‌టీలు ఉంది. దేశంలోనే అతి ఎత్తయిన ఏకైక స్వర్ణ విమాన గోపురంగా రికార్డు సృష్టించింది. రూ.80 కోట్లు నిధులతో 68 కిలోల బంగారంతో స్వర్ణతాపడం చేశారు. స్వర్ణ విమాన గోపురం కోసం భక్తులు, దాతలు నుంచి విరాళాలు సేకరించారు. విరాళాలు ఇచ్చిన దాతలకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. బంగారు విమాన దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పట్లు చేశారు. స్వర్ణ దివ్య విమాన గోపురం ఆవిష్కరణ ఘట్టంతో యాదగిరిగుట్ట ఆలయ పరిసర ప్రాంతాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయింది.స్వర్ణ విమాన గోపురం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు సీఎస్ శాంతకుమారి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే

# అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

పట్టభద్రులతో సమావేశమయ్యారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ, ఆదిలాబాద్- కరీంనగర్- నిజామాబాద్, మెదక్ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేస్తున్నాం. బీజేపీ మాత్రమే మూడు స్థానాల నుంచి పోటీ చేస్తోందన్నారు. విద్యావంతులు, ఉద్యోగులతో మాట్లాడే పరిస్థితి లేకపోవడంతో వేరే పార్టీలు పోటీ చేసే ధైర్యం చేయట్లేదు. మూడు సీట్లను బీజేపీ దక్కించుకుంటుందన్న నమ్మకం నాకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం నిరుద్యోగ సమస్య ఉంది. ఉపాధ్యాయులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇక కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 సబ్ గ్యారంటీలు అమలు చేయట్లేదు. వీటిపై ఆయా వర్గాల వారు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై 14 నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఈ ప్రభుత్వం ఎప్పుడు ఉండిపోతుందా అన్న పరిస్థితి ఉంది. మహిళలు, నిరుద్యోగులు, రైతులు, రైతు కూలీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎన్నికల ముందు అన్ని వర్గాల వారికి ఏదో ఒక హామీ ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా మోసం చేస్తోందని వారికి అర్థం అయింది. 100 రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారంటీలు 400 రోజులు అవుతున్న అతీగతీ లేదు. గ్యారంటీల అమలులో ప్రభుత్వం దగ్గర కనీసం ఎలాంటి కార్యాచరణ లేదు. హామీలతో అర చేతిలో వైకుంఠం చూపిస్తుంది తప్ప.. అమలు విషయంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. మహిళలకు నెలకు ఇస్తానన్న రూ.2 వేలు ఎప్పుడిస్తారో తెలియదు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.35 వేలు బాకీ పడింది. కల్యాణ లక్ష్మీ పథకంలో భాగంగా ఇప్పటి వరకు ఒక్క జంట కు కూడా తులం బంగారం ఇవ్వలేదు. రైతు భరోసా కింద రైతుకు, రైతు కూలీకి ఏటా రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. 50 లక్షల మంది రైతులు, 20 లక్షల మంది కౌలు రైతులకు ఇచ్చిన దాఖలాలు లేవు. వారి పంటపై ఇస్తామన్న బోనస్ ఏది? ఏ గ్రామంలో ఇల్లు కట్టించలేదో ఆ గ్రామంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆయన మాటపై నిలబడాలని నేను డిమాండ్ చేస్తున్నా. పక్కా ఇళ్ల నిర్మాణానికి ఇస్తామన్న రూ.5 లక్షలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలి. తెలంగాణ ఉద్యమం కారులకు 250 గజాల భూమి, అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.25 వేలు ఇస్తానని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. యువ వికాసం పేరుతో విద్యా భరోసా కార్డులు ఒక్క విద్యార్థికి కూడా ఇవ్వలేదు. పింఛన్ 2 వేల నుంచి 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందో తెలియదు. దివ్యంగులు, పెన్షన్ దారులను కాంగ్రెస్ ప్రభుతం మోసం చేస్తూ కాలం వెళ్లబుచుతోంది.ఆయుష్మాన్ భారత్ దేశం మొత్తం విజయవంతంగా అమలు అవుతుంటే.. తెలంగాణలో మాత్రం కేసీఆర్ పుణ్యమా అని తెలంగాణలో అమలు కాలేదు. కాంగ్రెస్ వచ్చాక కూడా పూర్తిగా అమలు చేయకుండా రోగులను ఇబ్బంది పెడుతోంది. గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లకు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు వాటి ఊసే ఎత్తట్లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్ అయిన వారికి 5 డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం గాల్లో దీపంలా ఉంచింది. రిటైర్ అయిన వారికి అందాల్సిన బెనెఫిట్స్ ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఉంది. పీఆర్సీ అమలు విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంనిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తోంది.

4 వేల నిరుద్యోగ భృతి ఊసు లేదు. బెల్ట్ షాపుల నిర్మూలనపై ఎలాంటి చర్యలు లేవు. బీసీ సబ్ ప్లాన్, మైనారిటీ షబ్ ప్లాన్ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. బీడీ కార్మికులకు ఈఎస్ఐ పరిధిలోకి తెస్తామన్న హామీ ఏమైంది. జర్నలిస్టులకు ఇల్లు, ఎవరైనా చనిపోతే రూ.5 లక్షలు ఇస్తామన్న హామీలు గాలికొదిలేశారు. పేదలకు సన్న బియ్యం.ఇస్తామని హామీ ఇచ్చారు.. కానీ ప్రధాని మోదీ గారు ప్రతి నెలా ఇస్తున్న 5 కేజీల ఉచిత బియ్యం కూడా సరిగ్గా సరఫరా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి చేతులెత్తేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్యూర్ కళ్ళకు కట్టినట్టు కనిపిస్తోంది. కేసీఆర్ అనాలోచిత నిర్ణయాలతో రూ.8 లక్షల కోట్ల కోట్ల అప్పులు తెచ్చింది. ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తోంది. మా పార్టీ అధికారంలోకివస్తే చాలు.. రాష్ట్రం ఏం అయిపోయినా పర్లేదు అన్న ధోరణిలో హామీలు ఇచ్చి... ఇప్పుడు అధికారంలోకి వచ్చిన పార్టీ అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేస్తోంది. డీఎస్సీ కోసం నిరుద్యోగులు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు రూ.80 వేళా కోట్ల అప్పుల్లో ఉన్నాయి. డిస్కంలకు ప్రభుత్వ సంస్థలు రూ.28,840 కోట్లు బకాయిలు ఉన్నాయి. వాటి బకాయిలు చెలించి నష్టాల నుంచి కాపాడాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు చూస్తోంది. నిజమైన తెలంగాణ ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు. నిజమైన మార్పు తెలంగాణలో అవసరం ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ని తెలంగాణ ప్రజలు ఆదరించారు.

## మహా శివరాత్రికి తెలంగాణ ఆర్టీసీ సంసిద్ధం

మొదటిపేజీ తరువాయి..

దర్శించుకునే అలంపూర్, ఉమా మహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ స్పెషల్ బస్సులు హైదరాబాద్‌లోని మహాత్మ గాంధీ బస్ స్టాండ్, జూబ్లీ బస్ స్టేషన్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ స్పెషల్ బస్సుల్లో 50 శాతం అదనపు చార్జీలను వసూలు చేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. గత ఏడాది శివరాత్రికన్నా ఈసారి 809 బస్సులను అదనంగా నడపనున్నారు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్. రద్దీకి అనుగుణంగా బస్సులను పెంచుతామన్నారు. మహా శివరాత్రి స్పెషల్ బస్సుల్లో కూడా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపారు.

## ఎమ్మెల్యే రాజా సింగ్‌కు బెదిరింపు కాల్స్

మొదటిపేజీ తరువాయి..

వచ్చాయి. ఆదివారం మధ్యాహ్నం తనకు రెండు నంబర్ల నుంచి కాల్స్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈరోజు కాకపోతే రేపు అయినా నీ తల నరికేస్తాం ఇన్షాల్లా! అంటూ తనను హెచ్చరించారని రాజా సింగ్ చెప్పారు. ఇప్పుడు మీ మోదీ (ప్రధాని నరేంద్ర మోదీ), మీ యోగి (యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్) కూడా నిన్ను రక్షించలేరంటూ తనను హెచ్చరించినట్లు టైగర్ రాజాసింగ్ తెలిపారు. ఆ ఫోన్ నంబర్లు వివరాలు మీడియాకు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా హిందువులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులను ఎవరూ పట్టించుకోరని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. తాను హిందువుల కోసం మాట్లాడితే ఉద్దేశపూర్వకంగానే తనపై చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. విద్వేషపూరిత ప్రసంగం చేశాడని సాకులు చెబుతూ తన సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేపిస్తున్నారని వాపోయారు. శైవ క్షేత్రం శ్రీశైలంలో శివ భక్తుల పైన పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని రాజా సింగ్ తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం ఒకరిద్దరు వ్యక్తుల మీద జరిగిన దాడి కాదని, మొత్తం హిందువుల మీద జరిగిన దాడిగా అభివర్ణించారు.హిందువుల పుణ్యక్షేత్రం శ్రీశైలంలో ముస్లింలకి షాపులు ఎందుకు ఇస్తున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. భారతదేశంలో భావప్రకటన స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని, అందుకు ఈ ఘటనే ఉదాహరణగా నిలుస్తుందన్నారు. "కంటెంట్ మోడరేషన్" ముసుగులో జరుగుతున్న వివక్షను హిందువులు బహిర్గతం చేయాలని మీడియాను తనకు సహకరించాలని కోరారు. హిందూ హక్కుల కోసం నినదిస్తే.. ఎలా అణచివేతకు గురవుతున్నారో హిందువులంతా తెలుకోవాలన్నారు.

## రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోంది

మొదటిపేజీ తరువాయి..

నిలుస్తోందని అన్నారు. అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే... కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతున్నదో అంతుచిక్కటం లేదని, అది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిందని కేటీఆర్ విమర్శించారు. తాజాగా రేవంత్‌రెడ్డి సరైన సమయంలో బీజేపీలో చేరుతానని హామీ ఇచ్చి లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లే తెలంగాణ కేంద్ర మంత్రులతో సహా మొత్తం బీజేపీ నాయకులు రేవంత్‌రెడ్డిని కాపాడుతూ రక్షణ కవచంగా నిలుస్తున్నారని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తానుచేస్తున్న ఆరోపణలో వాస్తవం లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అవినీతి, అరాచకాలపై వెంటనే స్పందించి తన చిత్తశుద్ధి



బీజేపీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖకు చెందిన రూ.1337 కోట్ల నిధులను సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత బావమరిదికి అప్పనంగా కట్టబెట్టి, అమృత్ పథకంలో చేసిన సొంకు సంబంధించిన పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి స్వయంగా వెళ్లి అందజేశామని, సాక్ష్యాలు అందించినా ఇప్పటికీ కేంద్రం స్పందించకపోవటం అంటే రేవంత్‌రెడ్డిని కాపాడుతున్నట్టేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ సంస్థల నుంచి చదరపు అడుగుకు రూ.150 చొప్పున ఆర్ఆర్ (రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ) ట్యాక్స్ పేరిట పన్ను వసూలు చేస్తున్నదని ప్రధాని మోదీ స్వయంగా పేర్కొన్నారని, కనీసం వాటిపై బీజేపీ ఒక మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు చేసి, భారీగా నగదు, ఆస్తులను గుర్తించినట్టుగా వార్తలు వచ్చి ఐదు నెలలు దాటినా ఇప్పటికీ అటు ఈడీ గాని, ఇటు మంత్రిగాని వాటిపై అధికారిక ప్రకటన కూడా విడుదల చేయలేదని గుర్తుచేశారు.

## స్వచ్ఛత ప్రవక్త, అంటరాని తనం నిర్మూలనకు, మూఢనమ్మకాలను
## పారద్రోలేందుకు కృషి చేసిన సంత్ గాడ్గే బాబా



వాంకిడి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కర్మయోగి భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ తెలిపారు. ఆది వారం వాంకిడి జేత్వాన్ బుద్ధ విహార్‌లో అంబేద్కర్ సంఘం నాయకుల ఆద్వర్యంలో గాడ్గే బాబా 149వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గాడ్గే బాబా చిత్రపటం వద్ద బుద్ధ వందన నిరించి నివాళు లర్పించారు. బాబా తన జీవితాంతం సమాజహితం కోసం పాటుపడ్డారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సినిమా నుంచి సమాజంలో సంపూర్ణ గౌరవం లభించే విధంగా అనేక పాఠశాలలో ఏర్పాటుచేసి వాటికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశాలలుగా పేరు పెట్టారని ఆయన తెలిపారు. గాడికే బాబా సంఘ సంస్కరణ కార్యక్రమాలను చూసి అంబేద్కర్ సైతం తన సమావేశాలకు ఆహ్వానించేవారని,జంతు బలి ఇచ్చే ఆచారాన్ని సమాజం నుంచి తరిమేసేందుకు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకలు విజయ్, సందీప్, ప్రతాప్, రోషన్, చింటూ, రమేష్ ప్రకాష్, ఇంద్రజిత్, భిమరావు, నాగ్ సేన్ ఉప్రే,తదితరులు పాల్గొన్నారు.

## ఓ మనసా పరిశీలించు




మామడ ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి :
నీ శత్రువు కన్నా... నీ నిర్లక్ష్యం నీకు ఎక్కువ కిడు చేస్తుంది.!!
కళ్ళు చూసే ప్రతి విషయం నిజం అనుకోవడం తప్పు.
చెవులు విని ప్రతి మాట సత్యము అనుకోవడం ఇంకా తప్పు..
చూసింది, విన్నది గ్రుడ్డిగా నమ్మి ఒకరి వ్యక్తిత్వాన్ని నిర్ధారించడం అన్నింటికన్నా పెద్ద తప్పు..!!
మనం ఇంకొకరికి నచ్చాలని రూలేం లేదు..
నచ్చకపోయినా నష్టం లేదు
మన వ్యక్తిత్వాన్ని చంపుకొని బ్రతకాల్సిన అవసరం ...
అంతకన్నా లేదు
తపన ఎంత తీవ్రంగా ఉంటుందో...
ప్రయత్నం కూడా అంతే తీవ్రంగా ఉండాలి...
అప్పుడే విజయం వర్తిస్తుంది
అడగని వారికి ఇచ్చే సలహా, ఆసక్తి లేని వారికి నేర్పి విద్య, స్వార్థపరులకు చేసే సాయం, సముద్రం మీద కురిసే వాన లాంటిది
ఈ సృష్టిలో ఒంటరివాడు అంటూ ఎవ్వరూ ఉండరు.
ఎందుకంటే,
చూసేటప్పుడు ఆకాశం,
అడుగు వేసేటప్పుడు నేల,
గొంతు తడిపేటప్పుడు నీరు,
శ్వాస పీల్చేటప్పుడు గాలి,
చివరకు చితి మీద పడుకున్నప్పుడు నిప్పు.
అందుకే సరిగ్గా గమనిస్తే ఈ ప్రకృతిలోని పంచభూతాలు ఎప్పుడు వెన్నంటి ఉండి నిన్ను ఒంటరి వాడిని చెయ్యవు.
అదే సృష్టి రహస్యం.
ఓం శాంతిః ఓం శాంతిః. ఓం శాంతిః.
సర్వేజనా సుఖినోభవంతు

## రాజనీతి శాస్త్రంలో కొండ గోవర్ధన్‌కు డాక్టరేట్

- డాక్టర్ కొండ గోవర్ధన్ ను సత్కరించిన మిత్రులు



నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : నిర్మల్ నివాసం ఉంటూ ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న కొండ గోవర్ధన్ శనివారం హైదారాబాద్ లో డాక్టరెట్ పట్టా పొందారు. రాజనీతి శాస్త్రంలో ఆయన చేసిన పరిశోధనలకూ గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. "పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ పొలిటికల్ అవేర్నెస్ అఫ్ గ్రాస్ రూట్ ఇన్ ఆదిలాబాద్ డిస్ట్రిక్" అనే అంశం పై ఉస్మానియా యూనివార్సిటీ ప్రొఫెసర్ నాయుడు అశోక్ మార్గదర్శనంలో విజయవంతంగా పరిశోధన పూర్తి చేశారు. నేరడిగొండ మండలంలోని మారుమూల గ్రామం గుత్పల నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న ఆయనకు నిర్మల్ లో వారి శ్రేయోభిలాషి స్వదేశ్ పరికిపండ్ల ప్రవాసి మిత్ర కార్మిక సంఘం అధ్యక్షులు, మిత్రులు మేరుగు సాయికుమార్, తుముల శ్రీనివాస్, గంగా కిషన్, మరియు ఫసియొద్దీన్ లు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా సంత్ గడికేబాబా 149వ జయంతి వేడుకలు



నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి : సంత్ గడికేబాబా 149వ జయంతి సందర్భంగా ఉద్యోగ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదర్శనగర్ లో గల రజక సంఘ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూ ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం గజ్జరం, భూమన్న, లక్ష్మన్న, గంగన్న, పోతన్న సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పొన్కల్‌లో శబరిమాత ఆశ్రమ గృహప్రవేశం



మామడ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి : మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో ఆదివారం శబరిమాత ఆశ్రమ గృహప్రవేశం ఘనంగా నిర్వహించారు. అనంతరం హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలదాస్ మహారాజ్, అర్చకులు రవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, యజ్ఞం చేశారు. శబరిమాత పాదపూజ చేసారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఇందులో భక్తులు లక్ష్మి, రాజవ్వ, శుశిలా, నారాయణ, ముత్తావ్వ, రాధా, గ్రామస్థులు పాల్గొన్నారు

## నేతకాని మహార్ సేవా సంఘ నేతకాని జిల్లా నూతన కమిటీ



బెల్లంపల్లి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా 100 ఫీట్ రోడ్ భగత్ సింగ్ నగర్ సున్నంబట్టి నేతకాని మహర్ సేవా సంఘం డా"అంబేడ్కర్ భవనంలో నేతకాని మహర్ సేవా సంఘం ఆధ్వర్యంలో డా"అంబేద్కర్ ఆలోచన ఆశయాలతో సమాజం పట్ల సరైన అవగాహన సామాజిక స్పృహ వున్న వారితో అన్ని మండలాల ప్రతినిత్యం వుండేలా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీగా రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రాంమ్మూర్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకొని వారందరికి నియామక పత్రాలు అందించారు.నేతకాని మహార్ సేవా సంఘం జిల్లా అద్యక్షులు



గుమాస శ్రీకాంత్, ప్రాధన కార్యదర్శిగా దాగం వలిహైదర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి రాజ్ కూమార్, అధికార ప్రతినిధిగా తాళ్ళపల్లి రాజలింగు, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఆకుదారి రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది




బెల్లంపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లె టూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ దాసి రమదేవి జ్ఞాపకార్థంగా దాతలు శ్రీమతి శ్రీ దాసి ఉమాదేవి-సదానందం పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 316వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు




దాసి ఉమాదేవి -సదానందం, చిప్ప అజయ్, రాజేందర్,మేకల మల్లేష్, చిలుముల మల్లేష్, క్యాతన్ శ్రీనివాస్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,యం డియుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కొలవురి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# బాసర క్షేత్రంలో భక్తజన సందడి





- అక్షరాభ్యాస పూజల కోసం క్యూ లైన్‌లో బారులు తీరిన భక్తులు
- అక్షరాభ్యాసాలు 1104

బాసర ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో భక్తుల సందోహం వేల కొంది. తెలుగు రాష్ట్రాల్లో నుండె కాకుండా మహారాష్ట్ర కర్ణాటక నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆదివారం దశమి అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం కలిసి రావడంతో భక్తులు పోటెత్తారు. పవిత్రమైన గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి నది తీరాన గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు చిన్నారుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అర్చకులు రెండు ప్రత్యేక అక్షరాభ్యాసం మండపాలలో అక్షరాభస పూజలను జరిపించారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారి అక్షరాభ్యాస దర్శన పూజలకు క్యూలైన్లో బారులు తీరారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టడంతో భక్తులు చిన్నారులు . అక్షరాభ్యాస పూజల కోసం గంటకు పైగా సమయం పట్టింది. వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు క్యూలైన్లలో మంచినీటి సరఫరా చేసిన ఆలయ పర్యవేక్షకులు డి శివరాజ్ అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారి చెంత అక్షరాభ్యాస పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తులను దీంతో వేల సంఖ్యలో భక్తులు తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని అక్షరాభ్యాస మండపాలలో వేద మంత్రోచ్చారణలతో అక్షరాభ్యాస పూజలు జరిపించి అమ్మ వాళ్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఆలయ పర్యవేక్షకులు డిశివరాజ్ ఏర్పాట్లు చేశారు.

## మల్లాపూర్‌లో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన





లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఆదివారం రోజున హనుమాన్ మందిరంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరై స్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వారిని గ్రామ వి డి సి సభ్యులు శాలువాతో సన్మానించారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆలయానికి 25 లక్షల రూపాయ లను మంజూరు చేశానని అన్నారు. అలాగే మండలంలోని అనేక గ్రామాలలో ఆలయాలను మంజూరు చేసి అభివృద్ధి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నిర్మల్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ ధర్మాజీ గారి రాజేందర్, నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత, గ్రామ మాజీ సర్పంచులు అడిచర్ల రవి, ధ్యా వత్ పోశెట్టి, మాజీ ఎంపీపీలు అద్వల రమేష్, కేశం రమేష్, అయిండ్ల భూపాల్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, కాంగ్రెస్ మండల కన్వీనర్ ఓడ్నాల రాజేశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ మెంబర్ సుంకరి సురేష్, శేఖర్, కేశం శ్రీనివాస్, లచ్చన్న, అశోక్, రాజు, ద్యావత్ ముత్యం, దినేష్, వి డి సి సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వాకర్స్ అండ్ లాఫింగ్ అసోసియే షన్ నిర్మల్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు దేవేందర్రెడ్డి, అధ్యక్ష ప్రధానకార్యదర్శులు నాలం శ్రీనివాస్, సురేందర్‌లు మాట్లాడుతూ నడకతో మానసిక ఉల్లాసం అలాగే నవ్వడం ద్వారా ఆయువృద్ధితో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్, చెస్ వాలీబాల్, క్యారం పోటీల కోసం వాలా సభ్యులు పోటాపోటీగా తలపడ్డారు. త్వరలో నిర్వహించబోయే ఫైనల్ పోటీ లలో గెలుపొందిన సభ్యులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాలా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆలయ పునర్నిర్మాణంలో.. ఆయన కృషి ఎనలేనిది

- ఆయన రూటే సెపరేటు - సమస్యల వాటి పరిష్కారానికి మదిలో మెదిలే పేరు ఉమేష్
- పలు కాలనీలలోని కుటుంబాలకు ఆర్థిక సహాయం
- బోథ్ లోని 12వ వార్డులో మైసమ్మ ఆలయ నిర్మాణానికి చేయూత
- దశాబ్దాల ఆలయ అభివృద్ధి కలను పూర్తి చేయించిన ఉమేష్
- మీలా ఊరికి ఒక్కడు ఉంటే చాలు గ్రామాలు ప్రగతి పథంలో
- అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ నీపై ఉండాలి - 12వ వార్డు కాలనీవాసులు

బోథ్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : బోథ్ మండల కేంద్రంలోని 12వ వార్డులో మైసమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ చేసిన కృషి తన వంతు పాత్ర ఎనలేనిదని ఆదివారం కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా మైసమ్మ ఆలయ పునర్నిర్మాణనికి తన సొంత డబ్బులను వెచ్చించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ముఖ్యంగా ఎన్నో ఏండ్ల అమ్మవారి ఆలయ నిర్మాణ కలను పూర్తి చేయించిన ఘనత ఉమేష్ కే దక్కుతుందని ఆయన సేవలను కొనియాడారు. అలాగే సామాజిక సమస్యలే కాకుండా ఆఖరికి కుటుంబ సమస్యలలో సైతం పరిష్కరించడంలో సాధ్యమైన మేరకు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న నిజమైన సామాజిక సేవకుడని తెలిపారు. ముఖ్యంగా అమ్మవారి అనుగ్రహం ఆశీస్సులు మీపై ఎప్పుడూ ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కాలనీ ప్రజలు తెలియజేశారు. ఏ సమస్య అయినా సరే పట్టణ ప్రాంత పరంగా నేనున్నానంటూ ముందుకు వచ్చి తీర్చడంలో తనకు తానే సాటి అని తెలిపారు. ఏదేమైనా ఆయన రూటే సెపరేట్ అని సమస్యల ప్రతి కాలనీ ప్రజల మదిలో మెదిలే మొదటి పేరు చట్ల ఉమేష్ అని పేర్కొన్నారు. 12వ వార్డు కాలనీవాసులు ఎప్పటికీ తమ మనస్సులలో గుర్తుంచుకుంటామని, మీరు పట్టణ అభివృద్ధికి పాటుపడుతున్న తపన మరువలేనిదని తెలిపారు. అనంతరం భక్తుల శివసత్తుల పూనకాలు యువతి యువకుల నృత్య కోలాటాలతో అంబర సంబరాలతో కోలాహలంగా భాజా భజంత్రీల డప్పుల సప్పులతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు నెత్తిన ఎత్తిన బోనాలతో అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు, సురేష్ వైద్య, మురళి, సిహెచ్ బ్రహ్మానందం, పోతా రెడ్డి, ఎల్ ఆర్ ఎస్, రాజు, మంచికుంట గంగాధర్, కూన రాము, కోల గంగయ్య, రమేష్, బింటు, సురేందర్, లక్ష్మణ్, హనుమాన్ యూత్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ రాష్ట్ర అధ్యక్షునికి అవార్డు



జన్నారం ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : ఈ నెల 22, 23 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో జరిగిన సీనియర్ సిటిజన్స్ కాంఫిడెరేషన్ జాతీయ సదస్సులో రాజస్థాన్ గవర్నర్ చేతులమీదుగ సిటిజెన్స్ కు ఉత్తమ సేవలు అందించినదుకు గాను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్యకు అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణనుండి శ్రీ పి. విశ్వనాథం దేవుడాస్ దేశపాండే ఉపాధ్యక్షులు, ఎం రాజన్న కార్యదర్శి సైండ్ల మొండయ్య, సంయుక్త కార్యదర్శి పి దయానంద్, రాష్ట్ర కోశాధికారి, ప్రతినిధులు గోపి సత్యనారాయణ బోనగిరి రాజరెడ్డి కోయాల్కర్, నారాయణ కొనరెడ్డి మల్లారెడ్డి, ఈగ సత్యనారాయణ,శ్రీనివాస చారీ,పళ్ళ సత్యనారాయణ, రామ్ కుల్కర్ని కళ్యాణి కుట్టి, పి కస్తూరి పుష్పలత, ఏ సువర్ణ పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్సీకి మద్దతు



బెల్లంపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : తెలంగాణ జన సమితి పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మందుగుల హరిప్రసాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ పార్టీ మద్దతు కాంగ్రెస్ పార్టీకి చెందిన నరేందర్ రెడ్డి కి తెలుపుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ బి. బాబన్న, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. రాంచెంద్రారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, జిల్లా సభ్యులు నీరటి రాజన్న ల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## జన్నారం మండలంలో పలు వివాహ వేడుకలో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్



జన్నారం ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి) : జన్నారం మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో బిఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ బుక్యా జాన్సన్ నాయక్ పాల్గొన్నారు. ఆదివారం జన్నారం లోని ఎస్ కె ఫంక్షన్ హాల్ లో జరిగిన ఐలవేణి రవి కూతురు సౌమ్య శ్రీనివాస్, జ్యోతి గార్డెన్ లో జ రిగిన ప్రీతీ, కార్తీక్ ల వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ ఖా నాపూర్ నియోజకవర్గ ఇంచా ర్జ్ భూక్యా జాన్సన్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ స భ్యులకు శు భాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

## వాలా దశాబ్ది ఉత్సవాలు



నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : వాకర్స్ అండ్ లాఫింగ్ అసోసియేషన్ నిర్మల్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు దేవేందర్రెడ్డి, అధ్యక్ష ప్రధానకార్యదర్శులు నాలం శ్రీనివాస్, సురేందర్ లు మాట్లాడుతూ నడకతో మానసిక ఉల్లాసం అలాగే నవ్వడం ద్వారా ఆయువృద్ధితో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్, చెస్ వాలీబాల్, క్యారం పోటీల కోసం వాలా సభ్యులు పోటాపోటీగా తలపడ్డారు. త్వరలో నిర్వహించబోయే ఫైనల్ పోటీలలో గెలుపొందిన సభ్యులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాలా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మా అమెరికా పర్యటన పుస్తక ఆవిష్కరణ

- డాక్టర్ లక్కరాజు నిర్మల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డిస్టిక్



బాసర ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : బాసర మా అమెరికా పర్యటనను అనుభావాల గురించి ఒక పుస్తకాన్ని రాశారు. ఈ పుస్తకం అమ్మవారి సన్నిధిలో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ , ఆలయ పర్యవేక్షకులు శివరాజ్ ఆలయ పిఆర్ఓ నారాయణరావు పటేల్ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేశారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం:ఆత్రం సుగుణ



నార్నూర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి) : పట్టభద్రులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ జపార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జసికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ తో కలిసి నార్నూర్ మండలం కేంద్రంతో పాటు తడిహత్నూర్ గ్రామంలో పట్టభద్రులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతుందని పట్టభద్రుల సమస్యలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మెదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయటం జరిగిందని,రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకండె దేవ్ రావు,ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వయం మారుతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మానే సంతోష్ జాకిరుల్లా,దస్తగిరి సంతోష్, యాదవ్ విట్టల్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీఆర్ఎఫ్ బృందంతో టన్నెల్ లోపలికి వెళ్లిన మంత్రులు

- ఉన్నత అధికారులతో కలిసి పరిశీలిస్తున్న మంత్రులు




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎస్ ఎల్ బి సి సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది సహాయక చర్యల్లో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మరో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్ డి ఆర్ ఎఫ్, మిలటరీ బృందాలతో కలిసి ఎస్ ఎల్ వి సి టన్న లోపలకి వెళ్లి పరిశీలిస్తూ, అహర్నిశలు కృషి చేస్తున్నారు ఎలాగైనా లోపల చిక్కుబడిన 8 మంది కార్మికులకు రక్షించే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులు పూర్తి చేయాలని సంకల్పతో సీఎం రేవంత్ రెడ్డి , ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని, కార్మికులను కాపాడే విధంగా అన్ని కోణాల్లో కొత్త టెక్నాలజీలను ఉపయోగిస్తూ రెస్క్యూ టీం లతో సహాయ చర్యలు చేపడుతున్నామని మంత్రులు వివరిస్తున్నారు. ఈ సాయంత్రం వరకు ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వస్తాయా లేదా..! అనే కోణంలో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఎన్డిఆర్ఎఫ్ రేస్క్యూ ఆపరేషన్ ఇప్పటివరకు కొనసాగుతున్నాయి

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



అడ్డాకుల. ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)

జీ.వీ.కే.ఆర్ న్యూరో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. వివిధ రోగాలకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని అడ్డాకుల మాజి జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సందర్శించారు.

## డబుల్ బెడ్రూం కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్‌కు కాలనీవాసుల విజ్ఞప్తి



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** డబుల్ బెడ్రూం కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సురేంద్రబాబు అధ్యక్షతన కాలనీవాసుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డబుల్ బెడ్రూం కాలనీలో నిజమేనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెలకు ఇచ్చారని, డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పడం బాధాకరమైన విషయం అని అన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నించారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, మిగతా బ్లాక్ లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని చెప్పారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభించలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

- ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి




**నాగిరెడ్డి పేట్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి):** రానున్న పట్టభద్రుల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరించిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి అన్నారు.ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రుల భరోసా పేదల పెన్నిధి అభివృద్ధికి సారధి విద్యా వ్యవస్థ పట్ల పట్టు కలిగిన విద్యావేత్త ఉమ్మడి మెదక్ - నిజామాబాదు అదిలాబాద్ కరీంనగర్ పట్ట బద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు కిరణ్ కుమార్ సీనియర్ నాయకులు రమేష్ గారు యూత్ ప్రెసిడెంట్ ఆసిఫ్ గారు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తాడూరులో వైభవంగా వీరభద్రుని సేవ



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడూరు మండల కేంద్రంలో శివ స్వాముల ఆధ్వర్యంలో ఆదివారం వీరభద్రుని సేవ వైభవంగా నిర్వహించారు.భోగ లింగేశ్వర స్వామి శివాలయం నుండి తాడూరు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా వీరభద్ర సేవ శివదీక్ష స్వాములచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.నేడు 24 వ తేది సోమవారం శ్రీ ఉమా భోగేశ్వర స్వామి ఆలయం లో ఉదయం 11 గంటలకు శివ పార్వతుల కళ్యాణోత్సవం,ఈనెల 25న మంగళవారం నాడు 10 గంటలకు ఇరుముడి,26న శివరాత్రి రోజు ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు జంగం శంకరయ్య ఒక ప్రకటన తెలిపారు.ప్రత్యేక పూజలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలని వారు కోరారు.



# ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ అధికారులతో మంత్రుల సమావేశం

- సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగించి సొరంగం లోపల చిక్కుకున్న వారిని కాపాడాలి
- ఎన్డీఆర్ఎఫ్ రెస్క్యూ టీమ్లకు ఆదేశించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- సహాయక చర్యల్లో భాగంగా సొరంగంలోకి బయలుదేరిన ఎన్డీఆర్ఎఫ్ ఆర్మీ బృందాలు





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో ఉన్న ఎస్ ఎల్ బి సి టన్నల్ పనుల్లో భాగంగా సొరంగం లోపలికి వెళ్లి టీబిఎం మెషిన్ తో పనులు చేస్తుండగా.. శనివారం నీళ్ల లీకేజీ తో మూడు మీటర్ల మేర సొరంగం కుప్పకూలిన సంఘటన చోటు చేసుకున్న విషయం విధితమే, టిబిఎం వెనుకలా ఉన్న 42 కార్మికులు హాహా కారాలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీసు క్రేన్ సాయంతో బయటపడగా కొంతమందికి గాయాలు అవ్వడం ,టీబీఎం మిషన్ ముందర ఉన్న ఎనిమిది మంది కార్మికులు చిక్కుపడి న సంఘటన విషయం విధితమే. ఇదిలా ఉండగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ పర్యట శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హుటా హుటి నా సంఘటన స్థలానికి చేరుకొని ఉన్నత ఇరిగేషన్ శాఖ అధికారులకు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తూ, రెస్క్యూ టీం తో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు 12 కిలోమీటర్ల లోపల కెళ్ళి సహాయక చర్యలు చేపట్టడంతో పాటు సొరంగంలో మోకాళ్ళ లోతు మట్టి చేరడం ద్వారా చేసేది ఏమీ లేక ఎన్డీఆర్ఎఫ్ బృందం తమ ఆపరేషన్ను నిలిపి వెనక్కి రావడం జరిగిందని సంబంధిత ఉన్నత అధికారులు పేర్కొన్నారు. కాగా ఆదివారం రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎస్ ఎల్బి సి దోమల పెంట సొరంగం ప్రాంతానికి చేరుకొని, మళ్లీ ఎన్ డి ఆర్ ఎఫ్, ఆర్మీ ఉన్నత అధికారి బృందంతో సొరంగం లోపల చిక్కుబడిన 8 మంది ని ఎలా కాపాడాలి..? అప్డేట్ టెక్నాలజీ ఉపయోగించి అన్ని కోణాల్లో సహాయక చర్యలు చేపట్టి కాపాడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆర్మీ ఎన్డీఆర్ఎఫ్ సహాయక చర్యలో భాగంగా మళ్లీ సొరంగంలోకి టీంలు వెళ్లాయి కుటుంబ సభ్యులు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి**

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం పనుల్లో భాగంగా టిబిఎమ్ మిషన్ తో బయలుదేరిన కార్మికులకు, సొరంగం మార్గం నుంచి నీళ్లు మట్టి రావడంతో పాటు మూడు మీటర్ల మేర సొరంగం కూలడం సంఘటన చోటు చేసుకున్న విషయం తెలియగానే సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని ఆదేశాలు జారీ చేస్తూ, ప్రత్యేక చాపర్ లో సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్లతో పాటు ఎస్పీలకు రెస్క్యూ టీం ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు ఆదేశించడం జరిగిందని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సంఘటన విషయం తెలియగానే సీఎంతో పాటు మేము దిగ్భ్రాంతికి లోనయ్యా మన్నారు. ప్రభుత్వపరంగా అన్ని సహాయక చర్యలు చేపట్టి లోపల చిక్కుబడిన 8 మంది కార్మికులను రక్షించే విధంగా చర్యలు చేపడుతున్నామని మీడియా సమావేశంలో పేర్కొన్నారు.

**సొరంగంలో చిక్కుకున్న వారి కుటుంబాల్లో ఆందోళన**

సంఘటన జరిగి 24 గంటలు గడుస్తున్నా నేపథ్యంలో లోపల చిక్కుకున్న కుటుంబాల్లో ఆందోళన మొదలైంది, ఇంతకు వారు బ్రతికి ఉన్నట్టా లేనట్టా..? అన్ని కోణాల్లో సహాయక చర్యలు చేపట్టి మా వారిని కాపాడాలని మంత్రులకు ఉన్నత అధికారులకు రెస్క్యూ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలకు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## శివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ




**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డుకు చెందిన శ్రీ లలిత సహస్రనామ సేవా సమితి ఆధ్వర్యంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శివ దీక్ష స్వీకరించిన శివ స్వాములకు ఆదివారము హౌసింగ్ బోర్డ్ బస్ స్టాప్ ఎదురుగా ఓంనగర్ కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివారంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వివిధ ప్రాంతాల నుండి కాలి నడకన,వాహనాలలో శ్రీశైలం వెళ్తున్న 1800 మందికి పైగా స్వాములకు మడితో కూడిన అన్న ప్రసాదం, పండ్లను పంపిణీ చేశారు.ఈనెల 25వ తేదీ వరకు ప్రతిరోజు ఫలదానము, అన్నప్రసాదం, అల్పాహారం, ప్రథమ చికిత్స,నీటి వసతి ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాధరాణి, సుజాత, నిర్మల, పద్మ, కృష్ణవేణి, బలేశ్వరి, సరిత, వెంకట సుబ్బమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన రేనివాట్ల గ్రామ వ్యక్తి మృతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి23:**నారాయణపేట జిల్లా మద్దూరు మండలం రెనివట్ల గ్రామానికి చెందిన సిరిగని రాములు 50 సంవత్సరాలు కనిపించకుండా పోవడంతో మిస్సింగ్ కేసు నమోదైన విషయం తెలిసిందే అయితే ఆదివారం రోజు మధ్యాహ్నం అందాజా 1:00 సమయంలో ఒక వ్యక్తి పెదిరిపాడు గ్రామ శివారులోని కనకరాయిని గుట్ట (సర్వే నంబర్ 174)లో ఒక మామిడి చెట్టుకు లుంగీతో ఉరి వేసుకుని చనిపోయి ఉండగా చుట్టూ పక్కల పొలం వాళ్ళు సమాచారం ఇవ్వగా ఖాజీపూర్ కు చెందిన చంద్రప్ప( మృతుని బావ), ఫిర్యాదురాలు నరసమ్మని తీసుకొని వెళ్లి చూడగా చనిపోయినది తన భర్త సిరుగని రాములు అని గుర్తించడమైనది.శవము కుళ్ళిపోయిన స్థితిలో ఉండి దుర్వాసన వస్తుంది.పోస్టుమార్టం నిమిత్తము శవమును నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది. పోస్టుమార్టం నివేదిక పొందిన తర్వాత పూర్తి వివరాలు తెలుపుతామని మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

## పనుల్లో జాప్యం.. ప్రయాణికులకు శాపం..

- అధికారుల నిర్లక్ష్యం - కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యం



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుండి వయా నాగనూలు మీదుగా కోడెర్ కొల్లాపూర్-రేవల్లి వనపర్తి వెళ్లి ప్రధాన రోడ్డు పనులు గత రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం హయాం లో బిటి రోడ్డు పనులు పూర్తి చేసి కల్వర్టుల పనులను వదలి వేయడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిస్పందించి అసంపూర్తిగా ఉన్న కల్వర్టు పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించడం తో పనులు దక్కించుకున్న సంబంధిత కాంట్రాక్టర్ గత మూడు నెలల క్రితం నామమాత్రంగా పనులను ప్రారంభించి పనులను వదిలివేయడంతో గుడిపల్లి గ్రామ సమీపంలో ప్రమాదకరంగా మారిన కల్వర్టుతో వాహనదారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇట్టి విషయాన్ని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి మూడు నెలలు అవుతున్నా పనులు నత్తనడగన సాగుతుండడంతో టిప్పర్లు,ఆర్టీసీ బస్సులు,ఇతర వాహనాలు వెళ్లేటప్పుడు పెద్ద ఎత్తున లేస్తున్న దుమ్ముతో వెనక వస్తున్నా వాహనాలకు ఏమి కనిపించకపోవడంతో ప్రమాణాలు జరుగుతున్నాయి.కల్వర్టు పనుల జాప్యంతోప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా సంబంధిత కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సంపద సృష్టించే వారికి కేంద్ర బడ్జెట్‌లో వాటా ఏది ?

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు



**అలంపూర్, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి) :** దేశంలో సంపదను సృష్టించే కార్మికులకు, కర్షకులకు బడ్జెట్ లో వాటా ఎక్కడని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమ్యూనిటీ హాల్లో ఆదివారం సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ పై ఏర్పాటు చేసిన జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రత్యక్ష పన్నులు పెంచి పరోక్ష పన్నులు తగ్గించి కార్మికులకు న్యాయం చేయకుండా,పెట్టుబడి దారుల సంపద పై పన్నును తగ్గించడమేమిటని ప్రశ్నించారు. సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గం 58 కోట్ల మంది ఉన్నారని, రూ.50 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్ లో కేవలం రూ.3600 కోట్లు మాత్రమే కార్మిక శాఖకు కేటాయించడం దేనికి సంకేతం అని అన్నారు. కార్మిక వర్గానికి వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించడం వల్ల దేశం అన్ని రంగాలలో అగ్రగామిగా ముందుకు వెళ్తుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం గురించి ఆలోచించకుండా అంబానీలు, ఆదానిలపై ఆధారపడి బడ్జెట్ ను ప్రవేశపెట్టారని విమర్శించారు. స్థూల జాతీయోత్పత్తిలో అత్యధిక వాటా అసంఘటితరంగ కార్మికుల నుంచి వస్తున్నదని, కానీ వారి రక్షణ కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని తెలిపారు. శ్రామిక పేదల కొనుగోలు శక్తిని కుదించడం వలన వారు కొనుగోలు చేసే సరుకులకు డిమాండ్ తగ్గుతుందన్న ఇంకిత జ్ఞానం పాలకులకు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికే ఎనిమిది గంటల పని దినం స్థానంలో 12 గంటల పని దినాలను పెంచారని, పని గంటల సమయాన్ని పెంచుతున్నారు తప్ప కార్మికుల ఆదాయాలు మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధిని కల్పించే చర్యలు బడ్జెట్ లో ఏమాత్రం లేవని విమర్శించారు. గత బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.86 వేల కోట్ల కేటాయించగా ప్రస్తుత బడ్జెట్లో రూ.3000 కోట్లు తగ్గించారని అన్నారు. ఉపాధి హామీ అంటే బిజెపి దృష్టిలో ఆదాని అంబానీ లాంటి కార్పొరేటర్లకు ఉపాధి కల్పించడమేనా అని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి న్యాయస్థానాలు వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం రూ.13 లక్షల కోట్ల మాఫీ ఎందుకు చేశారని ప్రశ్నించారు. పెట్టుబడిదారులకు ఇస్తే రాయితీలు, పేదలకు ఇస్తే దేశానికి భారం ఎలా అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ ను కార్మిక వర్గం అర్ధం చేసుకొని కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ ను సవరించేంత వరకు జరిగే పోరాటాలలో కార్మిక వర్గం భాగస్వాములై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గీతాలు కార్మికులను ఆలోచింపజేశాయి. సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి వివి.నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రాజు, అంగన్వాడి సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏమేలమ్మ, విఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ద్యాం అంజి, గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంజీవ రాజు, రైతు సంఘం నాయకులు బి.నరసింహ, హమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్, కార్మికులు విష్ణు, రఘు, తిరుపతి, నరేష్ ,రామకృష్ణ పాల్గొన్నారు.

# 27 కిలోల ఎండు గంజాయి పట్టుకున్న పోలీసులు

* అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయగా 27 కిలోల ఎండు గంజాయి లభ్యం..
* ఢిల్లీకి చెందిన అన్నా, చెల్లెలు సంజీల షేక్ ,రోహిత్ షేక్..
* ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్ కి వెళ్లి అక్కడ గంజాయి కొనుక్కొని ఇతర రాష్ట్రాల సప్లై
* గత ఆరు నెలల నుండి మీరు ఈ పని చేస్తున్నట్టుగా విచారణలో
* గంజాయి సీజ్ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి
* సీఐ రాజగోపాల్, ఎస్ఐ ప్రవీణ్



**పర్వతగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)** శనివారం రోజున సాయంత్రం మూడు గంటల సమయంలో వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ జా ఐపీఎస్ ,ఈస్ట్ జోన్ డిసిపి పి. రవీందర్, మామునూర్ ఎసిపి బి. తిరుపతి సూచనల మేరకు చింత నెక్కొండ సమీపంలో గల వైన్ షాప్ వద్ద పర్వతగిరి ఎస్ ఐ బి ప్రవీణ్ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచుండగా ఒక ఆడ మనిషి పేరు సంజీల షేక్, 22 సంవత్సరాలు ఒక మగ వ్యక్తి రోహిత్ షేక్ వయసు 27 సంవత్సరాలు, మూడు లగేజ్ బ్యాగులతో ఢిల్లీకి చెందిన వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న బ్యాగులలో 27 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. వెంటనే దానిని సీజ్ చేసి అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిద్దరు సొంత అన్నా చెల్లెలు ఢిల్లీకి చెందిన వీరు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ కి వెళ్లి అక్కడ గంజాయి కొనుక్కొని ఇతర రాష్ట్రాల వారికి విక్రయించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో పట్టుకోవడం జరిగింది. ఆదివారం రోజు పర్వతగిరి సీఐ బి రాజగోపాల్ వీరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ చేయడం జరిగింది. గత ఆరు నెలల నుండి మీరు ఈ పని చేస్తున్నట్టుగా విచారణలో చెప్పినారు. సిఐ రాజగోపాల్ వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుకార్డు ఉద్యమం చేపట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**పర్వతగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీయూఎఫ్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కందికట్ల జయ, మండల అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులతో కలిసి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో పోస్టాఫీసు వద్ద పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యమకారులు చేసిన పోరాటాలు,త్యాగాల వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని, అలాంటి ఉద్యమకారులను గత ప్రభు త్వం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు అధికార పార్టీ నేతలు కాంగ్రెస్ నాయకులు కలిసి ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ బోర్డును, ఉచిత రైల్వే, బస్సు పాసులు హెల్త్ కార్డులను, జీవిత బీమా లను ఏర్పాటుచేసి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ నాయకులు ముదురకోల నాగరాజు, వడ్లకొండ రమేష్, గరుగు రాజు, గఫ్ఫార్, బూర శ్యామ్ గౌడ్,కత్తుల శ్రీను, బరిగల విజయ, అర్షం కుమార్, బొట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సేవలు

*రఘునాథపల్లిలో ఉచిత వైద్యశిబిరం



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 23 ( ప్రజాజ్యోతి)** జనగామ జిల్లా కేంద్రంలోని వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి డైరెక్టర్లు మల్లారెడ్డి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ గోపిచంద్ లు తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 200 మందికిపైగా బిపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్లు వేణుగోపాల్, కడారి శ్రీను. శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు మహా సంకల్పం అవసరం

పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్



**తొర్రూరు, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి )** సమాజ సేవకు మహాసంకల్పం అవసరమని పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్ అన్నారు. తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం అవసరం అవుతుందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. యువత సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు. రాజకీయాలు ప్రజల బాగు కోసమేనని, ప్రజలను అభివృద్ధికి తీసుకురావడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కాకిరాల అభిమానులు, పలు గ్రామాల నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కుడా చైర్మన్..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** శ్రీ మహంకాళి బీరప్ప నందీశ్వర సింహ వాహన పోతురాజు భోగన్న నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఆత్మకూరు గ్రామంలో శ్రీ మహంకాళి బీరప్ప నందీశ్వర సింహ వాహన పోతురాజు భోగన్న నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీరప్ప స్వామివారి ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహలను పరిశీలించి, ఇంతటి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులను అభినందించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని, బీరప్ప స్వామి వారి ఆశీస్సులు పరకాల నియోజకవర్గ ప్రజలపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద మొత్తంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# భయం వీడితే ఏదైనా సాధించగలరు





- ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి..
- నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలి..
- పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**పర్వతగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్న పత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో 4200 మంది విద్యార్థులకు గాను 89.97 % మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల జిల్లా సమన్వయకర్త అపర్ణ తెలిపారు. అనంతరం పరీక్ష కేంద్రం ప్రాంగణంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు.విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు,మెనూ ప్రకారం అందుతున్న ఆహారం తదితర వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ భయం వీడితే ఏదైనా సాధించగలరని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదివి పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి, వైస్ ప్రిన్సిపల్ జోష్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసిపై అటవీశాఖ అధికారుల దాడి



**వెంకటాపురం,ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి** మూలకు జిల్లా వెంకటాపురం మండలం ఏజెన్సీలో ఆదివాసులపై అటవీ శాఖా అధికారులు వరస దాడులకు పాల్పడుతు న్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కొర్స నర్సింహ మూర్తి,ఉయిక శంకర్,పూనెం సాయి ఆరోపించారు.ఆదివారం వెంకటాపురం,చర్ల సరిహద్దు ప్రాంతం చర్ల రేంజ్ పరిధిలో అటవీ శాఖా అధికారుల చేత దాడికి గురై గాయాల పాలైన ఏకన్న గూడెం గ్రామానికి చెందిన కోరం సమ్మయ్యను పరామర్శించారు.దాడికి సంబంధించిన పూర్తి వివరాలు అడికి తెలుసుకున్నామని అన్నారు. అడవికి వెళ్లిన ఆదివాసీపైన అటవీ శాఖా అధికారులు మూడు ప్రక్కఎముకలు విరిగేలా అత్యంత పాశవికంగా దాడి చేయడం హేయమైన దుశ్చర్య అని మండిపడ్డారు.సమ్మయ్య తప్పుచేస్తే శిక్షించడానికి న్యాయ వ్యవస్థలు ఉన్నాయని,చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరిచ్చారని నిలదీశారు.తనని వదిలేయమని ఎంత ప్రాదేయ పడిన కనికరం చూపకుండా లుంగీ విప్పి తన మెడకు,మొఖానికి ముసుకు వేసి చేతులు వెనక్కి కట్టేసి విచక్షణ రహితంగా దాడి చేసినట్టు బాధితుడు చెప్పినట్టు తెలియజేసారు. ఆదివాసీలు అడవిని కాపాడితే అటవీ శాఖా ఉద్యోగులు కంచే చేను మేసినట్టు అడవిని అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఈ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సి, ఎస్టీ కమిష్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సమ్మయ్య కుటుంబం రోడ్డున పడిందని,నష్టపరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితుడు కోరం సమ్మయ్యకు న్యాయం జరగక పోతే చర్ల రేంజ్ ఆఫీస్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.జిఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,ఏఎన్ఎస్ మండల అధ్యక్షులు కుంజ మహేష్,వాసం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుమ్మరి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆత్మీయ సమ్మేళనం




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** నగరంలోని శంభునిపేట పరిధి మాధవ హస్పటల్ లో ఆదివారం కుమ్మరి(శాలివాహన) అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం డాక్టర్ రాజగోపాల్ ఆకారపు అధ్యక్షతన జరుగగా వారు ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ కుమ్మరి కులాన్ని సంఘటితం చేయడానికి ప్రతి ఒక్క కుమ్మరి కలిసికట్టుగా ఉండాలన్నారు. కుల వృత్తిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుండి ఆధునిక యంత్రాలు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో చలామణి అవుతున్న వివిధ కుమ్మర సంఘాలన్నీ ఏకతాటిపైకి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుల అభివృద్ధిలో మేధావుల పాత్ర ఎంతో అవసరమని అందుకు పలు రంగాల మేధావులు ముందుకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. వివిధ రంగాలలోనూ కుమ్మరులంతా ఏకతాటిపైకి వచ్చి కుమారుల అభివృద్ధి కోసం సలహాలు సూచనలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ చీఫ్ నాంపల్లి శ్రీనివాస్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రమేష్, ప్రముఖ వ్యాపారి విజ్జిగిరి రమేష్ మూర్తి, న్యాయవాది మాధవ శంకర్, కుల సంఘాల ప్రతినిధులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, కందికొండ వేణుగోపాల్ ప్రజాపతి, ఆకారపు మోహన్, సారంగపాణి, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# డిస్నీల్యాండ్‌లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ...




**దామెర, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ):** డిస్నీల్యాండ్ ఇ - టెక్నో స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. శనివారం దామెర మండలం ఒగ్లాలాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ-టెక్నో స్కూల్ లో ఎంతో ఉత్కృష్టంగా ఒక పండుగ వాతావరణంలో ఫేర్వెల్ ఉత్సవాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. 133 మంది 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీ నివాసం, డైరెక్టర్లు బాలుగు శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ లు, అలాగే కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, దయ్యాల భానుచందర్ బ్యాంకు మేనేజర్, దయ్యాల బుద్ధదేవ్ సూరజ్ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్, అన్న హరిత రాజు-ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, డాక్టర్ ఈశ్వర్, కావ్య, మీనా, శ్రీలత, శ్రావణి మరియు మౌనిక పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భవిష్యత్తులో విద్యార్థులు ఎలాంటి చెడు అలవాటులకు గురికాకుండా చెడు సహవాసాలు చేయకుండా తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరుడుగా ఎదగాలని మీకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యాన్ని మరవకూడదని పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అందుకు ప్రతి ఒక్క విద్యార్థి కంకణబద్ధుడై ఉండాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తోటి విద్యార్థులను ఉపాధ్యాయులను అలరించారు. 10వ తరగతి విద్యార్థులు వారి జ్ఞాపకం గా పాఠశాల డైరెక్టర్లకు ఉపాధ్యాయులకు బహుమతులు అందించి ఆశీస్సులు తీసుకున్నారు.

## గుండె పోటుతో యువ రైతు మృతి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండ లం అక్కంపేట గ్రామానికి చెందిన యువ రైతు కడుదుల విజేందర్ (33) గుండె పోటుతో మృతి చెం దాడు. ఆదివారం ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యుల కు తెలిపాడు. వెంటనే ఎంజీయం హాస్పిట ల్ తరలించగా అ ప్పటికే మరణించాడు. మృతునికి భార్య ఇద్దరు కూతురులు ఉన్నారు. పెద్ద కూతురు నాలుగు సంవ త్సరాలు రెండవ కూతు రు మూడు సంవత్సరాల వయసు కలి గి ఉన్నారు. విజేందర్ మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్న వయసులో గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోభ సంద్రంలో మునిగిపో యారు. విజేందర్ మృతితో లక్క మారు కాపు కులానికి చెందిన స్నేహితులు తీవ్ర సంతాపం తెలియజేశారు.

## నేటి ఎమ్మార్పీఎస్ సభను దిగ్విజయం చేయండి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి...** నేడు హైదరాబాదులో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని దిగ్విజయం చేయాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ కోరారు. నేడు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ సమావేశం డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో జేబీఎస్ బస్టాండ్ దగ్గర సికింద్రాబాద్లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారు. కావున హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ట్రస్మా ప్రయివేట్, పాఠశాలల సంఘం రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని భీమదేవరపల్లి మండల ట్రస్మా నాయకులు కొత్తకొండలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే బోధన బోధనేతర సిబ్బంది సమస్యల కోసం పోరాడే వ్యక్తి, ఎన్ఐఓఎస్ ద్వారా రాష్ట్రంలో సుమారు లక్ష మందికి పైగా డిస్టెన్సులో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించడానికి కారకుడు యాదగిరి శేఖర్ రావు అని అన్నారు. మేధావులు, విద్యావంతులకు, పట్టభద్రులు, నిరుద్యోగులు అందరూ ఫిబ్రవరి 27 వ, తేదీ రోజు జరిగే పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ లో పాల్గొని యాదగిరి శేఖర్ రావు (సీరియల్ నెంబర్.47) కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు బేరే యాదగిరి, కొండబత్తిని రాజేశం, పెగడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో ఆరోగ్య సేవలు భేష్

యాదగిరి గుట్ట ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):
యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో తెలంగాణ,రాష్ట్ర ముఖ్య మంత్రి, రేవంత్ రెడ్డి ఆదివారం పర్యటించిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ డి,ఎం,హెచ్,ఓ డా,శిల్పిని ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ,శాంత కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా





డాక్టర్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభం నాటి నుండి,యాదగిరి గుట్ట పై భక్తుల,కొరకు మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం అదే విధంగా అత్యధునిక 108, అంబులెన్సు ముఖ్యమంత్రి పర్యటన లో ఏర్పాటు చేయడం,మరియు అత్యవసర ఔషదాలు అందుబాటులో ఉంచడం జరిగిందని చీఫ్ సెక్రటరీ కి వివరించారు. అనంతరం చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రోగులకు యాదాద్రి,జిల్లా లోఅద్భుతంగా వైద్య సేవలు,అందిస్తున్నారని అదే విధంగా బ్రహ్మోత్సవాలలో భక్తుల కొరకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి,ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం అదే విధంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన లో మెడికల్ హెల్త్ క్యాంపు లో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి నందుకు డా,శిల్పిని ని ప్రశంసించారు.

## ప్రాజెక్టు పనులను అడ్డుకున్న లక్ష్మణాపురం గ్రామస్తులు

నాంపల్లి,ఫిబ్రవరి,23(ప్రజాజ్యోతి): మండలంలోని లక్ష్మణాపురం గ్రామంలో ప్రాజెక్టు కింద భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు ఆర్అండ్ఆర్



ప్యాకేజీ వచ్చిన కూడా తమకు అందక పోవడంతో ప్రాజెక్ట్ పనులను ఆదివారం అడ్డుకోవడం జరిగింది. అదేవిదంగా18 సంవత్సరాలు నిండిన వారికి, 2017లో చనిపోయిన వారికి ప్యాకేజీ రాలేదు. 327 సర్వేనెంబర్ లో భూములు కోల్పోయిన బాధితులకు అమౌంట్ ఇవ్వలేదు.అందుకు నిరసనగా గ్రామస్తులు ప్రాజెక్ట్ పనులను అడ్డుకున్నట్లు తెలిపారు. వెంటనే ప్యాకేజీ అందేలా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణు రెడ్డి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బూడిద శ్రీనివాస్ గారి అమ్మాయి కీర్తన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ



కార్యక్రమంలో పాల్గొని,చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట దేవరకొండ మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్,బంజారా సేవా సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు లాలు నాయక్,ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్ నాయక్, గుర్రపు తండ సర్పంచ్ రాములు నాయక్, గన్య నాయక్ తండ సర్పంచ్ రాములు నాయక్,రాముని గుండ్ల తండా సర్పంచ్ సక్రు నాయక్, బాలు, శ్రీను యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజు నాయక్స్,య్యద్ మోయిన్ పాషా, భాస్కర్ నాయక్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లిపాకాల ప్రాజెక్టు డైరెక్టర్ మోండే శ్రీను మృతి చాలా బాధాకరం

టిపిసిసి సభ్యులు పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి

మల్లేపల్లి,ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):
మండల పరిధిలో పెండ్లిపకాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్లి పాకాల ప్రాజెక్టు డైరెక్టర్ మోండే శ్రీను గారి మృతి చాలా బాధాకరమని వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టిపిసిసి సభ్యులు పి ఏ సి ఎస్ చెర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వారి వెంట మాజీ ఎంపీపీ మేకల శ్రీను, బోయేని శేఖర్,పాక అనిల్ మాజీ ఉపసర్పంచ్ వెంకటనర్సింహా మేకల గున్మాల్లి పాక లక్ష్మయ్య, బావ్లా తండా నగేష్ , మేకల నర్సింహా, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఉన్నట్లయితే వారి తల్లిదండ్రులు గత నెల రోజుల నుంచి కార్పొరేట్ విద్యావ్యవస్థల మాయాజాలంలో పడి తమ పిల్లల భవిష్యత్తు కోసం తలలు పట్టుకుంటున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలైన పలు ప్రముఖ కళాశాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల ను కలసి ఇంటర్ లో మంచి మార్కులు రావాలంటే మీ పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలంటే తప్పనిసరిగా మా కళాశాలలోనే చేర్పించాలని రంగురంగు బ్రోచర్లతో అందమైన వలను ఏరవేస్తున్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాకముందే ఈ తరహా కార్పొరేట్ మోసాలకు సామాన్య తల్లిదండ్రులు బలి అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థుల పై జరుగుతున్న మాయాజాలంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం.

# పది విద్యార్థులపై "కార్పొరేట్ కన్ను"..!

### తమ కళాశాలలోనే చేర్పించాలంటూ ఫోన్ల ద్వారా ఒత్తిడి

### రంగు.. రంగు బ్రోచర్లతో పిఆర్ఓల మాయాజాలం

### నల్గొండ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల వల

### ముందే చేర్పిస్తే రాయితీలు ఇస్తామంటూ హామీ

### విద్యావ్యవస్థ నియమాలకు తూట్లు

## పరీక్షలు రాయకముందే అనధికార అడ్మిషన్లు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

**అన్ని వసతులు మా వద్దే ఉన్నాయని...**

కార్పొరేట్ కళాశాలలో అన్ని వసతులు ఉన్నాయని ప్రత్యేకమైన హాస్టల్ వసతితో పాటు అధునాతన ఉత్తమ బోధన సిద్ధాంతం ఏసీ తరగతులు, చదువుతోపాటు ఉన్నత విద్యకు ఒక విద్యార్థికి



అందించవలసిన అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని అవే కాకుండా క్రీడలలో కూడా విద్యార్థులను రాణించే బాధ్యత మా కళాశాలది అంటూ కోరుతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల వివరాలు తల్లిదండ్రుల వివరాలన్నీ పదవ తరగతి స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా సేకరించి అలాగే మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులను కూడా పిఆర్ఓల ద్వారా సంప్రదిస్తున్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వందల పాఠశాలలు ఉన్నాయి. వేల మంది విద్యార్థుల వివరాలు సేకరించి వారిలో బాగా చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులకు వలవేస్తూ వారిని మా కళాశాలలో ఉంచాలని తగ్గ పారితోషకం ఇస్తామంటూ, నజరాణాలు మీకు దక్కుతాయని ఆశ చూపుతున్నారు. గ్రామాల్లో ర్యాంకులు సాధించే విద్యార్థులను పట్టుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

**విద్యా వ్యవస్థ నియమాలకు తూట్లు..**

కార్పొరేట్ కళాశాల వ్యవస్థలు విద్యా వ్యవస్థ నియమాలను తుంగలో తొక్కుతున్నాయి. సాధారణంగా పదవ తరగతి పరీక్షలు అయిన తరువాత ఫలితాల అనంతరం ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభించాలి. ఆ నియమాలను గాలికి వదిలి వేసి ఇంకా 4 నెలల సమయం ఉండగానే అడ్మిషన్లు ప్రారంభిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. తల్లిదండ్రులను ఆకర్షించే పనిలో పడి పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుపై కార్పొరేట్ కబంధ హస్తాల మధ్య నలిపివేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఇప్పుడు మాత్రం కళాశాలలో ప్రత్యేక వసతులు ఉన్నాయని హాస్టల్ గదులు బాగున్నాయని చెబుతారు. కానీ వాస్తవ పరిస్థితుల్లో హాస్టల్లో విద్యార్థినులుకు ఎటువంటి వస్తువులు లేవని, బాత్రూములు కూడా సరిగా లేవని మహిళా కమిషన్ లే తెలుపుతున్న ఏమి చేయలేని తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యా వ్యవస్థలతో పోటీ పడలేక తమ పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విద్యా విధానంలోకి వెళితే ఇంటర్ పరీక్షల్లో బైపిసి, ఎంపీసీలో ల్యాబ్ ద్వారా ప్రాక్టికల్స్ చేయవలసి ఉంటుంది. నల్లగొండ జిల్లాలోని కొన్ని కళాశాలలో ఎటువంటి ప్రాక్టికల్స్ లేకుండానే ఇంటర్ విద్యార్థులకు పూర్తి మార్కులు వేస్తూ వారి భవిష్యత్తును అంధకారంగా మారుస్తున్నారు. ప్రభుత్వా నియమాల ప్రకారం పేరెంట్స్ కమిటీ, ఫీజుల పట్టికను గాలికి వదిలి 2 లక్షలు, మూడు, ఐదు లక్షలు ప్రత్యేక ప్యాకేజీలు అంటూ తల్లిదండ్రుల స్థాయిని బట్టి దోపిడీకి తెరతీస్తున్నారు. విద్య పేరుతో ఇంత దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నామమాత్రపు తనిఖీలు కూడా చేయక పోగా వారి వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. కార్పొరేట్ కళాశాలలు తమ అంగ బలం, అర్థబలంతో అధికారులకు మామూళ్లు చేరవేస్తూ లేక అధికార బలంతో అణగ తొక్కుతూ విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తున్నారు.

నల్లగొండ జిల్లాలో జరుగుతున్న ఈ దోపిడీపై విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా సంబంధిత కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రత్యక్ష కార్యాచరణలోకి దిగుతామని హెచ్చరిస్తున్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులకు అవగాహన తప్పనిసరి..**

పదవ తరగతి నుండి ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు ఏ రంగం వైపు మొగ్గుచూపుతారు. వారి సామర్థ్యాన్ని బట్టి ఆ భవిష్యత్తు నిర్ణయమై ఉంటుంది. ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యపై అవగాహన కలిగి ఉండి తమ పిల్లల భవిష్యత్తు కోసం ఉన్నత విద్యావంతుల సలహాలు తప్పనిసరిగా తీసుకొని తీర్చిదిద్దే విధంగా అవగాహన పెంచుకోవాలి. కార్పొరేట్ సంస్థల వలలో పడి జేబులు ఖాళీ చేసుకోకుండా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని విద్యావంతులు సూచిస్తున్నారు. ఏదేమైనా నల్గొండ

## చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

జిల్లాలోని కార్పొరేట్ విద్యాసంస్థల మాయాజాలం పై తప్పనిసరిగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**51 ప్రైవేటు కళాశాలలు...**

నల్గొండ జిల్లా వ్యాప్తంగా 1483 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో హై స్కూల్ లు 229 ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలు సుమారు 800 ఉన్నాయి. కళాశాలల విషయానికి వచ్చేసరికి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మొత్తం 136 ఇంటర్ కళాశాలలు ఉన్నాయి. అందులో 13 ప్రభుత్వ, 72 గురుకుల, మోడల్ స్కూల్ కళాశాలలు, 51 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి.

**రోజుకు ఐదు నుండి పది సార్లు ఫోన్లు...**
**(పదవ తరగతి విద్యార్థిని తండ్రి, నల్గొండ)**

మా అమ్మాయి పదవ తరగతి చదువుతుంది. ఇంటర్ లో వారి కళాశాలలో జాయిన్ కమ్మని నల్లగొండలోని ప్రముఖ కార్పొరేట్ కళాశాలల నుండి ఎన్నోసార్లు ఫోన్లు వచ్చాయి. ఇప్పటికీ ప్రతిరోజు ఐదు నుండి పది సార్లు ఫోన్లు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు అడ్మిషన్ల సమయం కాదు అని చెప్పిన వినడం లేదు. ఒక్కసారి కళాశాలను విజిట్ చేయండి. ఆల్రెడీ అడ్మిషన్లు జరుగుతున్నాయి సార్.. మీ పాపని కూడా మా కళాశాలలో జాయిన్ చేయించండి అని ఒత్తిడి చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలా దోపిడీ జరుగుతుంటే, విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతూ ఉంటే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నట్టు.?

**స్పందించని డిఐఈఓ...**

ఇంటర్ లో ముందస్తు అడ్మిషన్లపై వివరణ కోరేందుకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దశ్రు నాయక్ ను ఫోన్ లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి,ఆలయంలో దివ్య విమాన స్వర్ణ గోపుర






మహాకుం భాభిషేక,సంప్రోక్షణ మహోత్సవంలో,తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చం అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆయనతో పాటు కలిసి, బ్రహ్మోత్సవాల్లో పాల్గోన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,భువనగిరి యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరెకల్,ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా యాదగిరి గుట్ట ప్రధాన అర్చకులు భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు ఇతర నియోజకవర్గల ఎమ్మెల్యేలు తమ నియోజక వర్గల్లో ముఖ్యమంత్రి సహకారం తో అభివృద్ధి పనులు చేయాలనీ ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందజేయాలనీ స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడు మీతో ఉంటాయని తెలిపారు.

## మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కుంభంపాటి వెంకటమ్మ

మల్లేపల్లి,ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):
కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామ పంచాయతీకి చెందిన కంభంపాటి వెంకటమ్మ ను మరొకసారి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు. వెంకటమ్మ మాట్లాడుతూ అఖిల భారత మహిళా



కాంగ్రెస్ అధ్యక్షులు అలకలంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి సునీతరావు నియమిస్తూ నియామక పత్రం హైదరాబాద్ గాంధీ భవన్ లో అందజేశారు. నాపై నమ్మకం ఉంచి మళ్లీ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామకంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, అదేవిధంగా నల్గొండ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, వెంకట్ రెడ్డి గారికి, పెద్దలు జానారెడ్డి గారికి, మా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ గారికి,మా పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గారికి, మా రాజకీయ గురువర్యులు డాక్టర్ వేణుధర్ రెడ్డి గారికి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవ రెడ్డి గారికి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ గారికి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి గారికి, మా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు,ఈ ఎన్నికకు కృషి చేసిన గోపగాని మాధవి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## మోండే శ్రీను మృతి చాలా బాధాకరం

నలగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్

మల్లేపల్లి,ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):
మండల పరిధిలో పెండ్లిపకాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్లి పాకాల ప్రాజెక్టు డైరెక్టర్ మోండే శ్రీను గారి



మృతి చాలా బాధాకరమని వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్ వారి వెంట దేవరకొండ మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది శెట్టి సుధాకర్, చెన్ననేంపల్లి మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీలుగా ప్రసన్న హరికృష్ణ, యటకారి సాయన్నలను గెలిపించండి

- ప్రసన్న హరికృష్ణని భారీ మెజారిటీతో గెలిపించాలి
- విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 23. బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయం కామారెడ్డి కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఎస్పీ అభ్యర్థిగా మన బహుజన బీసీ ముద్దు బిడ్డ, అసిస్టెంట్ ప్రొఫెసర్ కు రాజీనామా చేసిన ప్రసన్న హరి కృష్ణ కు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి యస్ పి అభ్యర్థి బహుజన బిసి బిడ్డ ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసిన సాయన్న లకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు అందరు కలిసి వీరికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపిచాలని బి యస్ పి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోకొండ రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల సురేష్, కామారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు ఈసిరి కాయల సాయిలు, కామారెడ్డి అసెంబ్లీ ఉపాధ్యక్షులు నత్తి జీవన్, ఈసరి హరి భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న హరికృష్ణని భారీ మెజారిటీతో గెలిపించాలని విద్యార్థి సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్,మెదక్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తరఫున విస్తరంగా ప్రచారం విద్యావేత్త, మేధావి, సమాజం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి కార్పొరేట్, కామన్ మ్యాన్ కి మధ్య జరుగుతున్న పోరాటంలో పట్టభద్రులు అందరు ఏకమై నిరుద్యోగ సమస్యలు తెలిసిన వ్యక్తి తన 19 సంవత్సరాల సర్వీస్ ను వదులుకొని తెలంగాణ సమాజం కోసం, యువత కోసం ముందుకు వస్తున్నటువంటి డాక్టర్ ప్రసన్న హరి కృష్ణ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సతీష్, వంశీ, రాజు, రాహుల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాదన్యత ఓటు వేసి భారీ మేజారిటితో గెలపించాలి


- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాద్యాక్షుడు తలారి ప్రభాకర్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) ఫిబ్రవరి 23. పట్టభద్రుల ఎమ్మెల్సీ గా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాదన్యత ఓటు వేసి భారీ మేజారిటితో గెలపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాద్యాక్షులు తలారి ప్రభాకర్ అన్నారు. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యావంతులు, మేధావులు, యువకులంత ఎకమై నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాదాన్యత ఓటు వేయాలని కోరారు. అదికారంలోకి వచ్చిన ఎడాధిన్నర కాలంలో 50 వేలకి పైగా ఉద్యోగాలని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకి ఉందన్నారు. ఆయా ప్రైవేటు రంగాలలో విధులు నిర్వహిస్తున్న పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పలు విద్యా సంస్థలను నడుపుతున్న వుడ్కూరి నరేందర్ రెడ్డి కి విద్యావంతుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనే నర్సయ్య, మేడిపల్లి ప్రశాంత్, అందే శ్రీదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలో మోస పోయాను

- నరేందర్ రెడ్డి ఓటమి లక్ష్యంగా పని చేస్తాను
- మాజీ డిఎస్పీ మదనం గంగాధర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కాంగ్రెస్ పన్నిన కుట్రలో మోసపోయానని, కాంగ్రెస్ ప్రభుత్వం తనను మోసం చేసిందని మాజీ డిఎస్పీ మదనం గంగాధర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిఎస్పీ మదనం గంగాధర్ మాట్లాడుతూ..ఒక్కనిగా వచ్చి నా జీవిత నేపథ్యాన్ని, కుటుంబ నేపథ్యాన్ని చూపెట్టి మీ అందరీ ముందు మీ అందరి ఆదరాభిమానాలను గెలుచుకోవాలని అనుకున్న కానీ ఇలా కుట్రలో బలి అవుతానని అనుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. భయపడి, వెనక్కి తగ్గి వ్యక్తిని కాదని కానీ నాపై అభిమానం పెంచుకొని, ఆదరణ చూపిన జనాలను చూస్తుంటే భాద అనిపిస్తుందన్నారు. సంచార జీవితం గడిపిన నాకు కుటుంబంలో ధైర్యమే కనిపించింది తప్ప, భయం ఎక్కడ లేదని అన్నారు. ఐదు నెలల పాటు ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్ళానని. నన్ను అభిమానించిన ప్రతి ఒక్క మేధావికి, సమాజంలోని నిరుద్యోగులకు, పట్టభద్రులు క్షమించాలని కోరారు. ఇండిపెండెంట్ గా దూసుకు పోతున్న నాకు పట్టభద్రుల డిమాండ్ కోసం కాంగ్రెస్ పార్టీ తో కలిస్తే మేనిఫెస్టో సులువు అవుతుందని అనుకోవడం జరిగిందని, ముఖ్య మంత్రి పిలిచినప్పుడు, ఒక వ్యవస్థలో పని చేసిన వ్యక్తిగా నేను వెళ్ళానని మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నా ప్రమేయం లేకుండానే పార్టీ కండువా కప్పి, సోషల్ మీడియాలో కాంగ్రెస్ లో చేరినట్లు ప్రచారం చేయడంతో అవాక్కయ్యానని, నాకు ఫోన్ ద్వారా మేసేజ్ వచ్చింది చూసుకుని షోక్ కు గురయ్యానని అన్నారు. అనంతరం మేలుకొని నాతో పాటు ఉన్న మిత్రులతో చర్చించగా కాంగ్రెస్ లో మేనిఫెస్టో ను అమలు చేస్తామని ముఖ్య మంత్రి సమక్షంలో ప్రెస్ మీట్ పెట్టి నన్ను పరిచయం చేసి పట్టభద్రులకు న్యాయం చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో సరే నని ఒప్పుకున్నామన్నారు. విత్ డ్రా చేసుకొని రావాలని సూచించడంతో విత్ డ్రా చేసుకున్న తర్వాత ఫోన్లో సంప్రదిస్తే ఎలాంటి సరైన సమాధానం ఇవ్వకపోవడంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పట్టించుకోకపోవడం కలచి వేసిందన్నారు. మోస పోయానని తెలుసుకున్నామని, నాకు ఓటు వేద్దామని అనుకున్న వారికి దీంతో న్యాయం జరుగుతుందని అనుకున్నామని కానీ అందుకు విరుద్ధంగా పార్టీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. నా అనుమతి లేకుండానే నా సమ్మతి లేకుండానే పార్టీ కండువా కప్పడం జరిగిందన్నారు. నాకు ఓటు వేయాలని అనుకున్నారో వారిని క్షమించమని అడుగున్నమన్నారు. నన్ను వంచించిన వారికి ఓటు వేయొద్దన్ని నిర్ణయం తీసుకున్నామని, అర్హులకు ఓటు వేయాలని అనుకుంటున్నామన్నారు. భారతీయ కార్మిక సంఘాల సమైక్య జాతీయ అధ్యక్షులు గొల్ల వల్లి దయానంద్ రావు మాట్లాడుతూ సంచార జీవితంతో ప్రారంభించి సంచలనం సృష్టించేలా ప్రచారం చేసిన మదనం గంగాధర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా మోసం చేయడం సరికాదన్నారు. ఇంటెలిజెన్స్ తో ద్వారా సమాచారం తెలుసుకొని పిలిపించి నమ్మక ద్రోహం చేశారని అన్నారు.సారీ గంగాధర్ అంటూ కండువా కప్పి ఫొటోస్ తీసి సోషల్ మీడియాలో వాట్సాప్ లలో పంపించడం జరిగిందని, నిన్ను పార్టీ గుర్తించింది, మంచి స్థానం ఉంటుందని, పార్టీ అండగా ఉంటుందని చెప్పారని, విత్ డ్రా చేసినాక ఎవ్వరూ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అన్నారు. అభ్యర్థి నరేందర్ రెడ్డి తనకు ఏమి తెలియనట్టు మాట్లాడారని అన్నారు. మాదిగ సంఘాల మహా కూటమి చైర్మన్ కిరణ్ మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ, సంచార జీవితం నుంచి మొదలు కొని, ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన గంగాధర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా కుట్ర పూరితంగా మోసం చేయడం సరికాదని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో గెలుస్తాడని, నరేందర్ రెడ్డి కి అడ్డుగా ఉన్నాడని ఆలోచించి కుట్రతో విత్ డ్రా చేయించారన్నారు. అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు రక్తాన్ని జలగల్ల పీల్చుకున్న నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం సరి కాదని ఆరోపించారు.

## అటవీప్రాంతంలో మళ్ళీ అగ్ని ప్రమాదం



నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామ శివారులోని అటవీప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం మళ్ళీ అగ్నిప్రమాదం సంభవించి మంటలు చెలరేగాయి. ఇదే అటవీ ప్రాంతంలో గురువారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి వందలాది ఎకరాల్లో గల నీలగిరి చెట్లు చాలావరకు కాలిపోయిన విషయం తెలిసిందే. తిరిగి మళ్ళీ ఆదివారం కూడా మంటలు చెలరేగడంతో సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని మంటలు ఆర్పేసినట్లు ఎఫ్ఆర్వో వాసుదేవరావు తెలిపారు. అటవీశాఖ అధికారులు స్పందించి అగ్నిప్రమాదం జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థుల ప్రతిభ ను వెళ్లకితీయుడం కోసం ఎస్ఎఫ్ఐ చేసే కార్యక్రమం అభినందనీయుం

- పరీక్ష హాలుకు 20 నిమిషాల ముందే చేరుకోవాలి
- ప్రముఖ న్యాయవాది కె సిద్ధిరాములు, కామారెడ్డి పట్టణ ఎస్పై బాల్ రెడ్డి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష







కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 23. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్లో గల శ్రీ సాందీపని జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో ఆదివారం 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించరు. ఈ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని ప్రముఖ న్యాయవాది కే సిద్ధ రాములు, పట్టణ ఎస్సై బాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించడం కోసం ఎస్ఎఫ్ఐ ఇలాంటి ప్రతిభా పరీక్షలు పెట్టడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ప్రతిభా పరీక్షలు వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన ఎంతగానో పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా మొదటిసారి పదవ తరగతి విద్యార్థులు బోర్డ్ ఎగ్జామ్స్ రాయబోతున్నా విద్యార్థిని, విద్యార్థులు ఈ పరీక్ష రాయడం వల్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. ఇలాంటి ప్రతిభా పరీక్షలు భవిష్యత్తులో ఎవరు నిర్వహించిన విద్యార్థులు పాల్గొవాలని కోరారు. అదేవిధంగా పరీక్షల పట్ల విద్యార్థులకు ఉన్న భయాందోళనలు ఇలాంటి పరీక్షల వల్ల వెళ్ళిపోతాయని కావున ఇలాంటి ప్రతిభా పరీక్షలను కచ్చితంగా విద్యార్థులు వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఏ పరీక్ష కు హాజీరైన 20 నిమిషాల ముందే హాజీరై హాలల్లో కూర్చుంటే అక్కడ ఉన్న పరిస్థితులు అవగాహన కలిగి భయం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అజయ్, ఎం అరుణ్, సాందీపని కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, నితిన్, మణికంఠ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి గంటల ఆలయానికి ఆహ్వాన పత్రిక అందజేత



రామారెడ్డి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) పోసానిపేట శ్రీ రాజరాజేశ్వర గుడి గంటలు మహాశివరాత్రి రథోత్సవానికి ఆహ్వానం ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కి ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు టంకరి రవి, మాజీ రైతుబంధు అధ్యక్షులు సిహెచ్ తిరుపతి, టంకరి రాజేందర్, కమ్మరి బాలరాజు, బండి శ్రీకాంత్, కోమటి నరేష్, బలగం లింగం, తెడ్డు రాజు, పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోతే పట్టభద్రుల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం

- రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ బకాయిలు చెల్లించకపోతే పట్టభద్రుల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా 8వేల కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయి, ఫీజు రియంబర్స్మెంట్ పథకం మీదనే ఆధారపడి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నారని, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ లు పూర్తయిన వారి సర్టిఫికెట్లు తీసుకోలేకపోతున్నారని, రియంబర్స్మెంట్ నిధులు చెల్లించకపోతే ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని లేనిచో పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అదేవిధంగా వచ్చే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగ అభివృద్ధికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు నిఖిల్,నగర నాయకులు సాయికిరణ్, రాకేష్ , భాను,రూపాంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా నగరంలో ఓల్డ్ కలెక్టర్ మైదానం,అమరవీరుల పార్క్ లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల తరుపున అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఆత్మబలిధానం చేసుకుంటే వారి త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ ను బొంద పెడితే అదే తోవలో పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి కూడ మేధావులు, విద్యావంతులు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. హైదరాబాద్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలు ఎన్ని అమలు చేసారో ముఖ్యమంత్రి రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు, హామీలలో అమరవీరుల కుటుంబాలకు 25 వేలు , యువతకు ఏడాది కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు 4వేల భృతి, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 15వేలు,18 సంవత్సరాలు నిండిన యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీ, విద్య భరోసా ఇవన్నీ ఉత్తుత్తి హామీలేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేక వారి పదవి కాలాన్ని పెంచి వారి నెత్తిమీద భారం మోపుతూ మరో పక్క నిరుద్యోగత పెంచిన బీఆర్ఎస్ తోవలోనే కాంగ్రెస్ నడుస్తుందన్నారు. 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి పోరాడి లాఠీ దెబ్బలు తిని, జైళ్లకు పోయిన సందర్భన్ని గుర్తు చేసారు. మండలిలో నిరుద్యోగుల తరుపున, టీచర్ల సమస్యల తరుపున ప్రశ్నించే గొంతుకలు కావాలి కానీ గులాంగిరి చేసే గొంతుకలు కాదన్నారు. నిరుద్యోగ యువత, టీచర్స్ పక్షాన పోరాడే బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు అంజిరెడ్డి కి, మల్క కొమురయ్య కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పలు పూజా కార్యక్రమాలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) ఫిబ్రవరి 23.దఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు చుక్కాపూర్ లక్ష్మి నరసింహ స్వామి ని దర్శించుకున్నారు. కుంకుమార్చనలు, వాహన పూజలు, బాసింగాలు, ఒడిబియాలు, పుట్టు వెంట్రుకలు గండ దీపాలు లతో పాటు ఇతర మొక్కుబడులు వివిధ జిల్లాలలో నుండి వచ్చి సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి టాలెంట్ టెస్ట్ నిర్వహించన పూర్వ విద్యార్థులు



కామారెడ్డి (ప్రజాజ్యోతి) ప్రతినిధి (బిబిపేట్) ఫిబ్రవరి 23.. తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి బాలుర ఉన్నత పాఠశాల బిబిపేటలో ఆదివారం 2003 - 2004 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పదవ తరగతి టాలెంట్ టెస్ట్ నిర్వహించరు. ఈ టాలెంట్ టెస్ట్ కు మండలంలోని ఐదు పాఠశాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు 109 మంది పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందించరు. ఇందులో తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి ఉన్నత పాఠశాల బీబీపేట కు చెందిన పదవ తరగతి విద్యార్థిని కుమారి అక్షయ ప్రథమ స్థానం సాధించి 3000 రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిని అందుకున్నరు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మూల రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం కుమారి అక్షయను అభినందించారు.

## గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తదానం

- 8వ సారి రక్తదానం చేసిన అంకం బాలకిషన్
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 23. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో టేక్రియాల్ గ్రామానికి చెందిన లక్ష్మీ కి గుండె ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ 8వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటు కున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గతములో గర్భిణీ మహిళలకు,తలసేమియా చిన్నారుల కోసం రక్తదాత బాలకిషన్ రక్తదానం చేయడం జరిగిందనీ,నిస్వార్థ సేవలు రక్తదాతలని అని అన్నారు. సకాలంలో రక్తాన్ని అందజేసిన బాలకిషన్ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.



## ఖానాపూర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో జిల్లా నాయకులు

- మాజీ జెడ్పీటీసీ నా రెడ్డి మోహన్ రెడ్డి



రామారెడ్డి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గంలో ఆదివారం పలు మండలాల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, యువతకు ఉపాధి కల్పనలో భాగంగా చేపట్టిన ఉద్యోగ కల్పనను దృష్టిలో పెట్టుకొని , రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నందున మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తపాస్ పల్లి జలాలతో వెంటనే చేర్యాల చెరువులు నింపాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**



**చేర్యాల,ప్రజాజ్యోతి :** చేర్యాల ప్రాంతం రైతులు వేసిన పంటలకు నీరు లేక పంటలు ఎండిపోతుంటే కన్నీరు కారుస్తున్నారు.. శివుడు తలపై గంగలా చేర్యాల ప్రాంతానికి తపాస్ పల్లి రిజర్వాయర్ ఉన్నా ఈ ప్రాంత చెరువుల నింపకుండా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తూ ఈ ప్రాంత రైతుల కన్నీటికి కారకులెవరు? ఇక్కడి అధికారులా! నాయకులా! అని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. ఆదివారం చేర్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తపాస్ పల్లి రిజర్వాయర్ కోసం ఈ ప్రాంత రైతులు విలువైన భూమిని కోల్పోయి అప్పటి ప్రభుత్వం రిజర్వాయర్ కోసం సేకరించిన భూమికి ధర తక్కువగా చెల్లించినా ఊరుకోవడానికి కారణం ఈ ప్రాంత రైతులు బాగుపడతారని, ప్రస్తుతం ఎండ తీవ్రత అధికం కాకముందుకే చేర్యాల ప్రాంత చెరువులు, బోరుబావులు ఎన్నడూ లేని విధంగా అడుగంటి పోవడం రిజర్వాయర్ నుండి ఈ సంవత్సరం చెరువులలోకి నీటిని విడుదల చేయకపోవడంతో గ్రౌండ్ వాటర్ రోజు రోజుకి అడుగంటి చెరువులు బీటలు వారుతున్నాయి. తక్షణమే బొమ్మకూర్ డ్యాం నుండి తపాస్ పల్లి రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసి, చేర్యాల ప్రాంత రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో చేర్యాల ప్రాంత రైతులను ఏకం చేసి సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కమిటీ సభ్యులు గూడెపు సుదర్శన్, సిద్దిరాం భద్రయ్య, గజ్జల సురేందర్, రఘు, నర్సయ్య పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

**తరలివచ్చిన భక్తజనం**

**ఘనంగా ప్రథమ వార్షికోత్సవం**



**రాయపోల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** రాయపోల్ మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మూడు రోజులు పాటు పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించి, చివరి రోజు ఆదివారం పెద్దమ్మ పెద్దిరాజుల వివాహం జరిపించారు. శతాధియుక్త, మహా బలాభిషేకం, అమ్మవారికి దుర్బలి, విశ్వరూప సందర్శనం, మహా పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను వేద పండితులతో ఛాత్రోయుక్తంగా అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి గ్రామస్తులు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి మొక్కలు చెల్లించుకొని సమర్పించారు. అనంతరం పోతరాజులు వీరంగం, గావు వంటి కార్యక్రమాలు శివసత్తుల ఆటపాటలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాలో రాంసాగర్ యువకులు



**రాయపోల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి.** మహా కుంభమేళాలో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామ యువకులు తరలివెళ్లి పుణ్యస్నానాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన యువకులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న మహా కుంభమేళా యాత్రలో భాగంగా గంగా నదిలో పుణ్య స్నానాలు చేశారు. అనంతరం గ్రామ యువకులు ఉత్తరప్రదేశ్ లో ని అయోధ్య రామ మందిరాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన కొండారి గణేష్. నాయిని రాజిరెడ్డి తో పాటు గ్రామ యువకులు ఆదివారం పేర్కొన్నారు.

## అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**చిన్నకోడూర్ , ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి ):** మండల పరిధి శనివారం రామునిపట్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్, విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పెన్నులు ,కంపాక్షులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్షర సేద్యం ఫౌండేషన్ అధ్యక్షులు బైతి దుర్గయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలోని 10/10 సాధించాలని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఎల్లవేళలా విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారం మా ఫౌండేషన్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ ,ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.




# ఏ ఒక్క ఓటు మిస్ కావద్దు.. అన్ని మన అభ్యర్థికి పడాలి

* మన నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ రావాలి
* పట్టభద్రుల ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాలి
* హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
* క్యాంపు క్యారాలయంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం
* రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** ఏ ఒక్క ఓటు మిస్ కావద్దు అన్ని మన అభ్యర్థికి పడాలి పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని 7 మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ హాజరయ్యారు. గ్రామాల వారిగా పట్టభద్రుల ఓట్లు ఎన్ని సాధిస్తారు ఎలా వారిని ఓటు వేయించాలి తదితర వాటి పై ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరూ కష్టపడాలి పట్టబద్రులందరినీ వ్యక్తిగతంగా కలిసి గెలిపించాలని కోరాలని తెలిపారు. ఒక్కొక్క ఎంపీటీసీ వారిగా ఓట్లు చేస్తే 40 వచ్చాయని పార్లమెంట్ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి మంచి మెజారిటీ వచ్చిందని ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల్లో మన నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ రావాలన్నారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అయిన ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం అన్నారు.పట్టభద్రులు ఎవరెవరు అనేది స్థానికంగా మీ అందరికీ తెలుసని ప్రతి ఒక్కరి ఓటు మనకు తెచ్చుకోవాలి పొరపాటున ఆ ఓటు వేరే పార్టీకి పడితే ఆ గ్రామంలో మనం నష్టపోతాం అన్నారు.55 వేల ఉద్యోగాలు ఇచ్చాం,బిఆర్ఎస్ అమలు చేసిన పథకాలు కొనసాగిస్తూనే కొత్త కార్యక్రమాలు అమలు చేస్తున్నాం అన్నారు.మీ అందరి సహకారంతో 92 మంది మాజీ ఎంపీటీసీ లకు ఇంచార్జి లుగా నియామకం చేయడం జరిగింది. ఈ ఎన్నికలు మధ్యాహ్నం 3 వరకే ఉంటుందన్నారు. మన అభ్యర్థి సీరియల్ నెంబర్ 2 ఆయన పక్కన 1 నెంబర్ వేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలా కష్టపడి పని చేశారు ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల్లో కూడా అందరూ కష్టపడాలన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవాల్సిందే హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురాల్సిందే అన్నారు.తెలంగాణ ఉద్యమం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో స్పీకర్ రక్షించే క్రమంలో అక్కడే ఉన్నాం అని విశ్వనాథన్ చెప్తున్నారన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని 5 సంవత్సరాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అహర్నిశలు కష్టపడే బాధ్యత నాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తెచ్చారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత నాదని నా ఎన్నికల కంటే రెండింతలు కష్టపడతా అన్నారు. ఓటరు టర్న్ ఐతే మళ్ళీ తేవడం కష్టం మీ ఊర్లో మీ ఓటరు మీ బాధ్యత అన్నారు.గ్రామం వారిగా లిస్ట్ ఉందనియూత్ కాంగ్రెస్ ఎక్కువగా పని చేయాలన్నారు. నేను 37 ఏళ్ల కింద 1986 లో ఎస్ఆర్ఆర్ కాలేజిలో పోటీ చేసి గెలిచానన్నారు. పట్టభద్రుల ఎన్నికలు జరిగే జిల్లాలోని 42 నియోజకవర్గాల్లో హుస్నాబాద్ ముందుంటుందనిరేపటి నుండి ఎన్నిక ప్రక్రియ ఎలా చేయాలని మీకు అవగాహన కల్పి స్తారన్నారు.14 వ లోక్ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ బ్రాండ్: ఏఐసీసీ సెక్రటరీవిశ్వనాథన్నాటి పార్లమెంట్ లో సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ ,రాహుల్ గాంధీ ఉన్న తెలంగాణ కోసం పోరాడామని 14 వ లోక్ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ బ్రాండ్ ఏఐసీసీ సెక్రటరీవిశ్వనాథన్ అన్నారు. స్పీకర్ మీరాకుమార్ మీద దాడి జరిగే అవకాశం ఉందని సెక్యూరిటీ ఆఫీసర్ నాకు చెప్పారని తెలంగాణ బిల్లు సమయంలో మేమంతా వలయం లాగ ఉన్నాం అని నేను చాలా గర్వంగా ప్రకటిస్తున్న ఆరోజు కొంతమంది తెలంగాణ బిల్లు రాకుండా బిల్లు పత్రాలు చింపారు అయిన బిల్లుపై వెనక్కి తగ్గలేదన్నారు. నాది తమిళనాడు రాష్ట్రం అయినప్పటికీ ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ కోసం అక్కడే ఉన్నాం అన్నారు. పొన్నం ప్రభాకర్ టైగర్.. ఫైటర్.. తెలంగాణ కోసం కొట్లాడారన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ లు సుధాకర్, నిర్మలా జయరాజ్ ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ 42 శాతం అమలు చేస్తూ చట్టం చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



* మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**చేర్యాల( కొమురవెల్లి) ప్రజాజ్యోతి:** బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేస్తూ చట్టం చేసిన తర్వాత నే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం BC లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరాలని డిమాండ్ చేశారు. కేవలం అసెంబ్లీలో తీర్మాణం చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందని, గతంలో కెసిఆర్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మాణం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. మాకు ఇప్పుడు కావాల్సింది తీర్మాణం కాదు...చట్టం అని ఆయన స్పష్టం చేశారు. 42 శాతం చట్టం చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల కాలంలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మెడిగడ్డ ప్రాజెక్టు కొంత కుంగిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం నానా హంగామా చేసిందని విమర్శించారు. SLBC టన్నెల్ కూలిపోయిన ఘటన కు ఏం సమాధానం చెప్తారని, ఎవరిని బాధ్యులని చేస్తారని ప్రశ్నించారు. కొమురవెల్లి ఆలయ అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని పేర్కొన్నారు. స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలతో వచ్చే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. గొప్ప పుణ్యక్షేత్రం గా అభివృద్ధి చెందిన కొమురవెల్లి కి దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం మాజీసిఎం కెసిఆర్ ప్రభుత్వం రైల్వే స్టేషన్ ను మంజూరు చేయించిందని, కొమురవెల్లి లో రైల్వే హాల్టింగ్ కల్పించాలని కోరారు. పార్టీ మారిన MLA విషయంలో కోర్టు తీర్పు కోసం వేచి చూస్తున్నామని మీడియా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానం గా చెప్పారు. ఆ 10 స్థానాలలో ఉప ఎన్నికలు వస్తే బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ విజయం ఖాయం

* కాంగ్రెస్ తోనే నిరుద్యోగులకు న్యాయం
* కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే ఎమ్మెల్సీని గెలిపిస్తాయి
* కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**చిన్నకోడూర్,ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విధానం, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి . భారీ మెజార్టీతో గెలిపిస్తాయి అని జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండలం పరిధిలో అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్ . జిల్లా ప్రధానకార్యదర్శి షాబోద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన విధానం ఒక్కొక్కటిగా అమలవుతున్న అరుగ్యారంటీలు ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగుల పట్ల కనబర్చిన ప్రభుత్వ చిత్తశుద్ధిలే నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టా భద్రుల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వూట్కూరి నరేందర్ రెడ్డి . భారీ మెజారిటితో గెలిపిస్తాయి అని అందుకు ప్రతి కార్యకర్త పట్ట భద్రుల ఇంటి తలుపు తట్టి ప్రభుత్వం భావి తరాల కోసం చేస్తున్న కృషినీ వారికి వివరించి పోలింగ్ కేంద్రనికి సమయానికి చేరుకొని కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి నరేందర్ రెడ్డి . మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ . ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు అంతే కాకుండా బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు చెప్పే మాటలు నమ్మవద్దని వాళ్ళ అవినీతి కేసులు మాపి చేసుకోవడానికే బిఆర్ఎస్ అభ్యర్థి నీ పోటీలో ఉంచకుండా కేంద్రం లో వున్నా బీజేపీ కి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు .ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్షరం, సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,మండల కన్వీనర్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, మాజీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ యాఫ్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెల్ల అజయ్, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నముండ్ల వినోద్,కొమ్ము ఎల్లయ్య,తాళ్లపల్లి రాజు, బర్ల స్వామి, దొంతరాబోయిన సంపత్, గుడిమల్ల మల్లేశం, కొండి దామోదర్, కర్రే మధు , బాత్తుల మల్లేశం, పుచ్చాకాయల వెంకటరెడ్డి, కోలన్ గణేష్ , బాబు మియా ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు



* పాలకులు మారినా దళితుల బతుకులు మారట్లేదు
* మార్చి 22న మెదక్ లో డిహెచ్ పిఎస్ జిల్లా మహాసభలు
* సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని సీపీఐ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి విమర్శించారు.మార్చి 22న మెదక్ లోని టిఎన్జీవో భవన్ లో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పిఎస్ ) జిల్లా మూడో మహాసభలకు సంబందించిన కరపత్రాలను ఆదివారం మెదక్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76ఏండ్లు గడిచిన నేటికీ జిల్లా లో కులవివక్ష, అంటరానితం, రెండుగ్లాసుల పద్దతి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు బడ్జెట్ లో వాటాగా కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. దళితులు ఆర్ధికంగా ఎదుగేందుకు ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.ప్రయివేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని అయన డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సామాజిక న్యాయం, కులనిర్మూలన కాగితాలకే పరిమితమైందని అయన వాపోయారు. దళితులను పాలకులు జెండాలు మోసే కూలీలుగా, ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని అయన విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఇతర సంక్షేమ పథకాల్లో దళితులకు ప్రత్యేకంగా వాటా కేటాయించాలని అయన డిమాండ్ చేశారు.దళితుల హక్కుల పరిరక్షణ కోసం దళిత హక్కుల పోరాట సమితి నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే పునరుద్దరించాలని అయన డిమాండ్ చేశారు. మెదక్ లో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం పాలకులు చర్యలు చేపట్టాలన్నారు.మార్చి 22న మెదక్ లోని టిఎన్జీవో భవన్ లో డిహెచ్పిఎస్ జిల్లా మూడవ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ముఖ్య అతిధిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యేసు రత్నం అనిల్ కుమార్ లు హాజరువుతున్నట్లు తెలిపారు. మహాసభలు విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమం లో దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు సంగమేశ్వర్, సంతోష, లక్ష్మణ్, కిషన్, గౌతమ్,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వై అశోక్ కుమార్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

* ఎమ్మెల్సీ కోదండరాం



**సిద్దిపేట,ప్రజాజ్యోతి :** జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్సీ కోదండ రామ్ మీడియా సమావేశం నిర్వహించారు. నిబద్ధతతో ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే వ్యక్తి అశోక్ కుమార్ అన్నారు. అన్ని జిల్లాలో ప్రచారం నిర్వహిస్తున్నా మన్నారు. నాకు చాలా ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయని వై అశోక్ కుమార్ అన్నారు. డబ్బుల రాజకీయాలకు భిన్నంగా నాకు సపోర్ట్ చేస్తున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ ల గొంతుకగా పనిచేస్తా అని, 317జీఓ పై పోరాటం చేసి న్యాయం జరిగే వరకూ పోరాడతామన్నారు.రెసిడెన్సీ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక పని భారం పడుతుందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్, నాయకులు రామచంద్రం, రాములు, కొండల్ రెడ్డి ,పి.ఎల్లయ్య, డీబీఎఫ్ నేత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

* అప్పం శ్రవణ్ కుమార్



**జహీరాబాద్, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి జ్యోతి )** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ జహీరాబాద్ నాయకుడు అప్పం శ్రావణ్ కుమార్ కోరారు. పట్టణంలోని శాంతినగర్లో పట్టభద్ర, టీచర్స్ ఓటర్లను ఆదివారం కలిశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారికి విన్నవించారు. బ్యాలెట్ పేపర్లో వారి సీరియల్ నెంబర్ ఒకటి అని తెలియజేశారు. ప్రజల పక్షాన నిలిచే పార్టీ బీజేపీ మాత్రమేనని భరోసా కల్పించారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్ సమాచారం, ఓటు వేయడం పై ఎటువంటి సందేహాలు ఉన్నా తనను కానీ బీజేపీ శ్రేణులను కానీ సంప్రదించా లని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సనాతన ధర్మమే నిలుస్తుంది..

**నారాయణఖేడ్:** సనాతన ధర్మమే నిలుస్తుందని దుద్యాల అంబికా శివయోగి మహారాజ్ విశ్వబ్రహ్మేంద్ర సిద్దిపేట పీఠాధిపతి ధర్మ ధ్వజ మహారాజ్, బ్రహ్మశ్రీ గురురాజు శర్మలు అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గ శివ స్వాములు స్థానిక మంగళ పేట్ భవాని ఆలయం నుండి చారిత్రాత్మక కాశీనాథ్ ఆలయం వరకు నిర్వహించిన మహా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సనాతన హిందూ ధర్మాన్ని ఏ శక్తి కూడా తగ్గించలేదని, ఎంతమంది ఎన్ని ప్రయత్నాలు చేసినా సనాతన ధర్మమే నిలుస్తుంది,గెలుస్తుందని చెప్పారు. శివ స్వాములు నిర్వహించినటువంటి మహా పాదయాత్ర ఆధ్యాత్మిక శివతత్వాన్ని పెంపొందించిందని ప్రతి మానవుడు జీవితంలో ఒక్కసారైనా 41 రోజులు శివదీక్ష చేయాలన్నారు. శివుని ఆరాధిస్తే జీవితంలో అన్ని శుభాలు కలుగుతాయన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక చత్రపతి శివాజీ మహారాజ్ తయారు కావాలని చెప్పారు. కులాల కుమ్ములాటకు పోకుండా హిందువులంతా ఒక తాటికి పైకి రావాలన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ వివిధ మండలాల శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

- బీజేపీ మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి
- మండల అధ్యక్షుని సన్మానించిన ముడిమ్యాల బిజెపి నాయకులు



**చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):** రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను ఆదివారం ముడిమ్యాల గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు సీనియర్ నేత ఊరడి రాములు ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. .బీజేపీ గ్రామ స్థాయిలో బలపడుతూ ప్రజల మద్దతు పెంచుకుంటోందని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలుస్తోందని, 19 వ విడత నిధులను ఈ వారంలోనే విడుదల చేయనున్నట్లు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారని గుర్తుచేశారు. పార్టీ కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించిన ఆయన పార్టీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూద శ్రీను, ఊరడి రాములు, ప్రవీణ్, దామరిగిద్ద శ్రీరాములు, ఊరడి మల్లేశ్, అంజయ్య, మహేందర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# ఫలితాల ఆధారిత అభ్యసనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

- ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకుడు డా.జయప్రకాష్ నారయణ్




**ముషీరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** ఫలితాల ఆధారిత అభ్యసనకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకుడు డా.జయప్రకాష్ నారయణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం(టీడీఎఫ్) సహకారంతో సీఐఐ తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ యూత్ ఎంపవర్మెంట్ ద్వారా 2050 నాటికి తెలంగాణ అభివృద్ధి అనే థీమ్ తో 'ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి' అనే అంశంపై ఆదివారం నిర్వహించిన సదస్సులో సీఐఐ తెలంగాణ చైర్మన్ సాయి డి.ప్రసాద్ ప్రసంగిస్తూ తెలంగాణ ఎంఎస్ఎమ్ఇ పాలసీకి సిఫార్సులను రూపొందించడంలో ఇండియన్ ఉమెన్ నెట్ వర్క్ తెలంగాణ చేస్తున్న కృషిని ప్రశంసించారు. పనిప్రాంతంలో లింగ సమానత్వం సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐఐ సదరన్ రీజియన్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, టీడీఎఫ్-యఎస్ఏ ట్రస్టీ మాజీ చైర్మన్ డాక్టర్ జి.గోపాల్ రెడ్డి, కావేరి విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వి.ప్రవీణ్ రావు, మారుతి సుజుకి లిమిటెడ్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు సివి.రామన్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సీఐఐ తెలంగాణ వైస్ చైర్మన్ ఆర్ఎస్ రెడ్డిలు హాజరై ప్రసంగించారు. 200 మందికి పైగా పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# మన ఆలోచన ఆధ్వర్యంలో ఘనంగా సంత్ గాడ్గే 150వ జయంతి ఉత్సవాలు

కటకం నర్సింగరావు



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి ప్రతినిధి :** నాగోల్ లో మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో పెద్దవూర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ గాడ్గే స్వచ్ఛభారత్ పితామహుడు అని చరిత్రలో పరిశుభ్రతే దైవమని తొలి సంఘసంస్కర్త అని చీపుర్లతో వీధులన్నీ కీర్తించిన మతిష్కాలని శుభ్రం చేసిన వాగ్గేయకారుడు సంత్ గాడ్గే బాబా అని ఈ సందర్భంగా అన్నారు గుడికి బదులు బడిలో ఆధ్యాత్మికత వేదికి నాడని అంబేద్కర్ దేవుడు అన్న దాక్షకుడని సామాజిక న్యాయం కోసం పరితపించిన సంఘ విప్లవకారుడు సమస్త ఛందసాలను హేతుతో ఖండించిన సాధువు అని అన్నారు ప్రకృతిని కాపాడుకోవాలని చెప్పిన పర్యావరణ వాది జీవితాన్ని సమాజాన్ని అర్పించిన సర్వసంగ పరిత్యాగి సంత్ గాడ్గే బాబా అని ఈ సందర్భంగా అన్నారు ఆయన జీవిత చరిత్ర నేటి రేపటి యువతరానికి ఒక స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పూస నరసింహ బెస్త , రేవల్లి నరేష్ , గౌరీ పుష్పలత రత్నం , శ్రీనివాస్ అడ్వకేట్ వినయ్ కుమార్ రజక బచాబోయిన శ్రీనివాస్, అందేపాటి రమేష్ గారు, వేముల కొండల్ వేముల రమేష్ , బీసీ సంఘం ముఖ్య నాయకులు కార్యకర్తలుమరియు రజక సంఘం ముఖ్య నాయకులు, పాల్గొనడం జరిగింది.

# అంగరంగ వైభవంగా దేవుళ్ళ విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవాలు

- గుంజల్ పహాడ్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం
- ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**ఫరూక్నగర్, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి ప్రతినిధి :** జిల్లేడు చౌదరిగూడ మండలం గుంజల్ పహాడ్ గ్రామంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి, శ్రీ సీతారామచంద్రస్వాముల విగ్రహాలతో పాటు శివలింగం, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్టదైవాన్ని కొలవాలని, ఆధ్యాత్మిక చింతలను అలవర్చుకుంటే మానవుని జీవితం ప్రశాంతంగా కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో నేటితరం యువత ప్రధాన పాత్ర పోషించాలని, సనాతన ధర్మాలను పాటిస్తూ తమ దైవభక్తిని చాటాలని కోరారు. గ్రామంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట తో పాటు బొడ్రాయి పండుగ నిర్వహించడం సంతోషకరమని అన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని, ఎక్కడైతే దైవభక్తిని చాటుతూ ధర్మం వైపు నిలుస్తారో ఆ ప్రాంతం లో లక్ష్మీ దేవత కొలువై ఉంటుందని, ఆ ప్రాంత ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హాఫీజ్, స్థానిక మాజీ సర్పంచ్ జ్యోతి హన్మంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పీఎసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు సుబాన్ రెడ్డి, వజ్రలింగం, సత్య ప్రమోద్, బాబు రావు, రెడ్డి నర్సింలు, మల్లయ్య, శేఖర్, జహంగీర్, జోగు రాములు, తుప్పుడు నరసింహా, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్ణయం

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి .జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టి బీసీ రేజర్వేషన్ల ప్రక్రియను మొదలు పెట్టినందుకు సీఎం.ఏ.రేవంత్ రెడ్డి కి,టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కి,మంత్రి.భట్టి విక్రమార్క పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.హైదరాబాద్ బేగంపేట లోని పూలే భవన్ లో శనివారం సీఎం రేవంత్ రెడ్డి గారు,టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియిజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి మెంబర్ వి. జగదీశ్వర్ గౌడ్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ..

సోనియామ్మా, రాహుల్ గాంధీ అశీసులతో రేవంత్ రెడ్డి పాలనా సాఫీగా సాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం మాలి విడత కులగణన కూడా వేగవంతం చేసి.. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రేజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు, స్థానిక ఎన్నికలలో రేజర్వేషన్లు అమలు చేస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లోనే కులగణన జరగడం గమనారం. తెలంగాణ ను అదర్శంగా తీస్కొని కేంద్రం సైతం కుల గణన పై ఆలోచించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలోని బీసీలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# సిఎం గారు కృష్ణ మాదిగ ట్రాప్‌లో పడొద్దు



డాక్టర్ పిడమర్తి రవి

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మందకృష్ణ మాదిగ ట్రాప్ లో పడొద్దని ఆయన బిజెపి ఏజెంట్ అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు ఎల్బీనగర్ నియోజకవర్గం మాదిగ జేఏసీ యూత్ అధ్యక్షుడు కొమ్ము అంజి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యను ముఖ్యమంత్రి అయిన 12 నెలలో పరిష్కరించాలని అలాంటి గొప్ప ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండడం మనందరి అదృష్టమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మందకృష్ణ మాదిగ ట్రాప్ లో పడి మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ అమలుకు జాప్యం చేయొద్దని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ కావాలనే కృష్ణ మాదిగ చెప్పడం విడ్డూరంగా ఉందని తెలంగాణ రాష్ట్రంలో ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం డి గ్రూప్‌లో తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ లేరని కేవలం ఏబిసి మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారని అన్నారు. వర్గీకరణ ఉద్యమానికి ముగింపు పలికి తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు పరిచినందుకు వర్గీకరణ ఉద్యమ నేత ఎక్కడైనా స్వీట్లు పంచుకుంటారు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటారు కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ చేసినందుకు ఇష్టపడని బిజెపి ఏజెంటు ఏ సంబరాలు పాల్గొనకుండా ఈ క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకి వస్తుందని భావించి మౌనంగా ఉన్నారని అన్నారు. మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో 119 నియోజకవర్గ కేంద్రాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతా తెలుపుతూ కృతజ్ఞత సభలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోమాదిగ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్.టెక్నో డిడ్ చైర్మన్ దామోదర్,జన జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ మీసాల మల్లేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఇన్చార్జి డాక్టర్ నంద్రు నరసింహ మాదిగ, బిజెపి పార్టీ నాయకులు గద్దల అంజిబాబు, తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమళ్ళ మొగులయ్య, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ జేఏసీ ఎల్బీనగర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు కొమ్ము అంజి, నక్క సుధీర్, రమేష్, నరేష్ నక్క దిలీప్ గుర్రం కొటేశ్,జోగు గణేష్, మీసాల మహేష్, లపంగి రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్ర రాజకీయాలపై రుద్రనేత్రుడై లేచిన చత్రపతి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- చత్రపతి చరిత్రపై కూడా కొందరి కుట్రలు
- చర్ల అంతిరెడ్డి గూడలో ఛత్రపతి వీర శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే శంకర్



**నందిగామ, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** ఆనాటి క్షుద్ర రాజకీయాలపై రుద్రనేత్రుడే లేచి భరతమాత నుదుటిపైన నెత్తుటి తిలకం దిద్దిన మహనీయుడుగా చరిత్రకెక్కిన పోరాట వీరుడు చత్రపతి వీర శివాజీ యువతకు ఆదర్శంగా నిలుస్తారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం చెర్ల అంతిరెడ్డిగూడ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తూ.. చత్రపతి శివాజీ నాటి రాజకీయాలపై ఒంటరిగానే దండెత్తి విజయం సాధించిన మహనీయుడు, సార్వభౌముడు అని కొనియాడారు. ఒక లక్ష్యం కోసం సామాజిక తత్వం కోసం పోరాటం చేసిన ఛత్రపతి శివాజీ చరిత్రను కూడా కొన్ని రాజకీయ పార్టీలు దుష్టశక్తులు తమకు అనుకూలంగా రాజకీయ స్వార్థం కోసం ఆయన పేరును మలుచుకుంటున్నారని యువతకు సూచించారు. హిందూ ధర్మ వాదిగా చత్రపతి ప్రస్థానం అన్ని వర్గాలను ప్రేమించారని, గౌరవించారని చరిత్రలో అందరికీ ఆయన సమన్యాయం చేసిన చరిత్ర ఉందని, ఏ వర్గాన్ని ఆయన కించపరచలేదని, ఆత్మగౌరవం కోసం చత్రపతికి జరిగిన అవమానం కోసం ఆయన ఆనాటి రాజులపై దండెత్తి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని అయితే కొన్ని మతతత్వ పార్టీలు కుట్రలు చేస్తూ ఆయనను ఒక వర్గానికి అంటగడుతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. చత్రపతి శివాజీ అందరివాడని ఆయన ఆలోచనలు, ఆశయాలు మానవాళికి అందరికీ ఉపయోగమని శంకర్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగరంగ వైభవంగా వీర శివాజీ ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. ఎమ్మెల్యే శంకర్ ను గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున ఘనంగా సన్మానించారు.

# అమ్మ నాన్నల పేరిట ఎంత సేవ చేసినా తక్కువే

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- రామేశ్వరంలో అమ్మ నాన్నల జ్ఞాపకర్తంగా కల్యాణమండపం నిర్మాణం
- మాజీ జెడ్పిటిసి సాయికృష్ణ సేవలకు అభినందన
- కార్యక్రమానికి హాజరైన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**నందిగామ, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి) :** ఈ సృష్టిలో అమ్మ నాన్నల రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని వారి పేరిట జ్ఞాపకార్థంగా సామాజిక సేవలు చేపట్టడం ఎంతో అభినందనీయమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిలు అభినందించారు. షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామీ దేవస్థానం ఆవరణలో కీ"శే " మంచి రేవుల జంగయ్య, బీమమ్మల జ్ఞాపకంగా వారి కుమారుడు మాజీ జెడ్పిటిసి మంచిరేవుల కళమ్మ, సాయి కృష్ణ దంపతులు నూతన కళ్యాణ మండపం నిర్మించి దేవాలయానికి అప్పగించారు. బాలానగర్ మండలం వీరన్నపల్లి గ్రామానికి చెందిన వీరు నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపంను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు. అంతకుముందు రామేశ్వరం దేవాలయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కళ్యాణమండపం నిర్మించినందుకు సాయి కృష్ణ కలమ దంపతులకు అభినందనలు తెలిపారు. కన్న తల్లిదండ్రులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం అని జన్మనిచ్చిన తల్లిదండ్రులు లేని పక్షంలో వారి పేరిట ప్రజలకు సామాజిక సేవలు చేయడం కూడా ఎంతో పుణ్యం అని వారి పేరిట ఎన్ని సేవలు చేసిన తల్లిదండ్రులకు సేవ చేసుకున్నట్టేనని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి పురుషోత్తం రెడ్డి, ఆశన్న గౌడ్, నాయినోన్పల్లి చంద్రశేఖర్, మల్లికార్జున్, ప్రేమ్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యారణ్యం ఏడో వార్షికోత్సవ వేడుకలు



**ముషీరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** విద్యారణ్యం ఏడో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించినట్లు విద్యారణ్యం వ్యవస్థాప కులు మాడుగుల శశిభూషణ సోమ యాజి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సంప్రదాయ గురుకుల వ్యవస్థను పున రుద్ధరించేందుకు ఉద్దేశించిన వైదిక కేంద్రం విద్యారణ్యం అని అన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథు లుగా సత్య జ్ఞాన్ మహదేవ దేశిక పరమాచార్య స్వామి, పద్మభూ షణ్ కెఇ.వరప్రసాద్ రెడ్డి, అనంతలక్ష్మి, అనంత పద్మ నాభరావు, డా.ఎం. విద్యాసాగర్, ఎల్.వి.సుబ్రహ్మ ణ్యం, స్వామి సత్యవ్రతా నంద సరస్వతి, జమ్మలమడక సూర్యనారాయణ, శ్రీనివాస్, వంశీకృష్ణ, సలక్షణ గణపతి, కృష్ణ యజుర్వేదం, కెఇ. స్థలసాయి, స్తనాచార్యులు పాల్గొని వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతీ ఏటా నిర్వహించే క్రికెట్, చెస్ టోర్నమెంట్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసినట్లు తెలిపారు.

# సువర్ణ యంత్ర విగ్రహ ధ్వజ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి ప్రతినిధి :** శ్రీ స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం 23 ఫిబ్రవరి ఉదయం 7 గంటల 55 నిమిషాలకు ఘనంగా నిర్వహించినారు ఆలయ చైర్మన్ కప్పెర కృష్ణారావు వైస్ చైర్మన్ సుందరగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ సరూర్నగర్ చెరుకు తోట కాలనీలో పోచమ్మ బస్తి వద్ద నిర్మించబడుతున్న ఈ ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు త్రిమూర్తుల దేవతలను విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించినారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి దేవతలను దర్శనం చేసుకుని దేవతలకు పండ్లుఫలహారాలు ప్రసాదాలు హారతులు ఇచ్చి ప్రజలకు అందించారు దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు దేశం సుభిక్షంగా ఉండాలని సకల పంటలు పండి అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ ముక్కోటి దేవతలను శరణు వేడుతూ అంతా మంచి జరగాలని ఈ సందర్భంగా అన్నారు.

# పరిధిలోబేకరీ గడ్డలో దర్గా సందల్ ఉత్సవంలో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోబేకరీ గడ్డలో దర్గా సందల్ ఉత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో పర్వీజ్ అఫ్జల్ ఫరీద్ యాసిన్ గఫర్ మరియు దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాలయ్య నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఒగ్గు కళాకారుల సంగీత వాయిద్యాల మధ్య అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం నియోజవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. అమ్మవారి 21వ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ ప్రెసిడెంట్ నగేష్,ఆలయ కమిటీ అధ్యక్షులు శ్యాంసుందర్, గంగారాం, ప్రేమ్ కుమార్, బాలాజీ, చిన్న,నాగరాజు, హన్మంత్, బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, షాకీర్, కృష్ణ యాదవ్, తాఫిక్, చోటు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లోటస్ ప్లే స్కూల్ యాన్యువల్ డే మ్యూజికల్ నైట్ ప్రోగ్రాంలో పాల్గొన్న టి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల మల్లారెడ్డి నగర్‌లో లోటస్ ప్లే స్కూల్ యాన్యువల్ డే మ్యూజికల్ నైట్ పాల్గొనడం జరిగినది. వారు ఈ ప్రోగ్రామ్ ని ఇంత బాగా జఆర్గనైజ్ చేసిన లోటస్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ శ్యామ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి ఎథిక్స్, యాక్టివిటీస్, కల్చరల్ ఆక్టివిటీస్, ఎడ్యుకేషన్‌తో రన్ చేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించడం జరిగినది.

# కొంపల్లి మున్సిపాలిటీ బీజేపీ పట్టణ అధ్యక్షుడు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో చావా ప్రత్యేక షో

- చావ సినిమా ద్వారా ఘనమైన హిందూ ధర్మ స్థాపనకు పోరాడిన వీరుని చరిత్ర తెలిపే ప్రయత్నం చేశారు.
- ఈటల రాజేందర్ (మల్కాజిగిరి ఎం.పి)
- కొంపల్లి సినీ ప్లానెట్ థియేటర్లో చావ సినిమా ప్రత్యేక షో వేయించిన పెద్దబుద్దుల సతీష్ సాగర్.



**కొంపల్లి, ఫిబ్రవరి-23 ప్రజాజ్యోతి :** ఛత్రపతి శివాజీ మహరాజ్ తనయుడు శ్రీశంబాజీ మహరాజ్ జీవితం ఆధారంగా ఇటీవలే విడుదలై అఖండ హిందూ ప్రేక్షకుల ఆదరణ పొందుతున్న చావ సినిమాని నేడు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని వీక్షించారు.హిందూ ధర్మ స్థాపనకు పోరాడిన శంభాజీ మహరాజ్ జీవిత చరిత్రను నేటి తరానికి తెలియాలనే ఉద్దేశంతో ఈ సినిమాను స్వంత ఖర్చులతో ఉచితంగా కొంపల్లి పట్టణ ప్రజలకు చూసే అవకాశం కల్పించిన కొంపల్లి పట్టణ బీజేపీ పార్టీ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్‌కు ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. సినిమా అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో హిందూ ధర్మ స్థాపన కోసం మరాఠా యోధులు చేసిన యుద్ధ విన్యాసాలు చాలా గొప్పవి. అలాంటి



చరిత్ర ఆధారంగా నిర్మించిన ఈ సినిమా మొగలుల అరాచకాలు కళ్ళకు కట్టించినట్టు చూపించిన దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ మరియు చిత్ర బృందాన్ని అభినందించారు.తల్లిదండ్రులు బావి తరాలకు చరిత్ర తెలిసే విధంగా పిల్లలకి సినిమా చూపించాలని ఈటల రాజేందర్ కోరారు.చావ సినిమా చూడటానికి విచ్చేసిన వీక్షకులకు మహిళా మోర్చా నేతలు కాషాయ కండువా,నుదుటిన తిలకం దిద్ది సినిమా హాలులోకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజి రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు, మాధురి,దుర్గా అశోక్, మధు,మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్,శంకర్ నాయక్, మహేందర్, తిరుపతి. మహిళలు చిన్నారులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి కె ఓటు వెయ్యాలి అని అభ్యర్థించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి23, ప్రజా జ్యోతి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ కాసుగంటి నారాయణ్ రావు డిగ్రీ కళాశాల మైదానంలో పట్టభద్రుల ఎన్నికల భాగంగా గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... అభ్యర్థులలో





అందరి కంటే అర్హత కలిగిన వ్యక్తి విద్య వేత్త ఇప్పుడు ఉన్న మనలో చాలా మంది పిల్లలు ఏ కాలేజ్ అంటే అల్ఫోర్స్ అని తెలిపారు మన పిల్లలలో కూడా చాలా మంది అల్ఫోర్స్ విద్యార్థులు అల్ఫోర్స్ కాలేజిలో విద్యను అభ్యసించిన వారే మీరు కూడా మీ బంధువులకు మిత్రులకు శ్రేయోభిలాషులతో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించండి అని సూచించారు.

విద్యార్థుల నిరుద్యోగుల సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి నరేందర్ రెడ్డి మీరు అందరు నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపించాలి అని కోరారు.

## నూకపెల్లి సరస్వతి మాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్రం పూజలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
### చిన్న పిల్లలకు అక్షరాబ్యాసాలు

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి23, ప్రజా జ్యోతి

జగిత్యాల మండలంలోని నూకపెల్లి హౌసింగ్ అర్బన్ కాలనీలో కొలువై ఉన్న చదువుల తల్లి







ధ్యాన గ్యాన విద్య సరస్వతి దేవి ఆలయంలో ప్రతి నెల జరిగే మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు ఈ ఉత్సవాలలో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం చేశారు తదుపరి ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మి నరసింహ శర్మ ఆధ్వర్యంలో భక్తులచే హెూమం నిర్వహించారు హెూమం అనంతరం చిన్నపిల్లలకు అక్షరాబ్యాసం లు ఘనంగా నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు మూల నక్షత్రం సందర్భంగా విచ్చేసినటువువంటి భక్తులకు ఆలయ కమిటీ వారిచే భక్తులకు అన్నప్రసాద అన్నదానం వితరణ చేశారు ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ వారు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## కులాంతర వివాహం చేసుకున్నందుకు దాడి


కొడిమ్యాల,ఫిబ్రవరి 23,(ప్రజాజ్యోతి): కులాంతర వివాహం చేసుకున్నాడని అబ్బాయి అన్నపై దాడి చేసి గాయపరచిన సంఘటన కొడిమ్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల మేరకు కొడిమ్యాల గ్రామానికి చెందిన నడిగట్ల హరీష్ అదే గ్రామానికి చెందిన అమ్మాయిని మూడు రోజుల క్రితం వేములవాడ టెంపుల్ లో ప్రేమ వివాహం చేసుకున్నాడు.వీరిద్దరి కులాలు వేరు కావడంతో కులాంతర వివాహం ఇష్టం లేని అమ్మాయి కుటుంబ సభ్యులు,బంధువులు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హరీష్ అన్న మహేష్ పై దాడి చేసి గాయపరచడం జరిగిందని హరీష్ తండ్రి నడిగట్ల మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23,(ప్రజాజ్యోతి):

పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ కేంద్రంలో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఈనెల 24 వరకు ఓటు వేయాలని



సూచించారు. వోటింగ్ పూర్తి ఐయ్యేంత వరకు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను డీఆర్డీఓ, నోడల్ ఆఫీసర్ శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ డీడీ శ్రీనివాసరావు, యాదగిరి, ఇతర అధికారులు ఉన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. అధికారులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.

# గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### నిరుద్యోగుల పట్ల చేసిన అన్యాయాన్ని ప్రతి పట్టబద్రుడికి వివరించాలి
### -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

ధర్మపురి(ఫిబ్రవరి 23)ప్రజా జ్యోతి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రోజున పెగడపెల్లి మండల కేంద్రంలోని






పార్టీ కార్యాలయం వద్ద పట్టభద్రులు పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా విప్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెగడపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనందుకు అనందగా ఉందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల గురించి పాలకులు పట్టించుకోలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 50 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని,జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగిందని,దీని ద్వారా భవిష్యత్తులో కూడా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయడం జరుగుతుందని,మన పార్టీ అభ్యర్థి పైన ప్రతిపక్షలు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం జరుగుతుందని,పార్టీ నేతలు అందరూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరుద్యోగుల పట్ల చేసిన అన్యాయాన్ని ప్రతి పట్టబద్రుడికి వివరింఛాలని,రైతులకు సంబంధికి కూడా రుణమాఫీ కానీ వారికి కూడా రుణాలను మాఫీ చేస్తామని,బోనస్ డబ్బులు రాని వారికి కూడా బోనస్ డబ్బులు వీలైనంత త్వరగా అందించేల బాధ్యత నేనే స్వయంగా తీసుకుంటానని,పట్టభద్రులు నరేందర్ రెడ్డి సిరియల్ నెంబరు 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,అదే విధంగా సోమవారం కరీంనగర్ లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో పెద్ద ఎత్తున పట్టభద్రులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు,టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగుడ సాధించలేద

### మైనార్టీ గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదు
### కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలను చిన్నచూపు చూస్తుంది
### మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారు
### బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):

జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని , మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్సర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనవడ సాధించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల , టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల , టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని , నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడు ఆయన మాట్లాడింది , కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేతకాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులపైనే ఉందన్నారు. ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. అందుకే కాంగ్రెస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా నిలబెట్టే లేకపోయిందని ఎద్దేవా చేశారు. కమిషన్ల ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని, ప్రజా భవన్



వేదికగా ఈ తంతు జరుగుతుందన్నారు. మైనార్టీలు గుడ్డిగా కాంగ్రెస్ కు ఓటు వేసే రోజులు పోయాయన్నారు. మైనార్టీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, మైనార్టీలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గా నరేందర్ రెడ్డిని గెలిపించండి.

### ప్రజా సంఘాల పట్టభద్రులకు సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపు...
### స్థానికుడనైన నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన నరేందర్ రెడ్డి.

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23,(ప్రజాజ్యోతి):

కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి పంపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పట్టబద్రులకు పిలుపునిచ్చారు.ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వివిధ ప్రజా సంఘాలలో పనిచేస్తున్న పట్టభద్రుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ పట్టభద్రులను నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డి నిరంతరం కృషి చేయడంతో పాటు నిరుద్యోగ నిర్మూలన కోసం, అన్ని రంగాల ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధన కోసం పూర్తిస్థాయిలో అవగాహన ఉండి ప్రభుత్వంతో మాట్లాడే చొరవ ఉన్న నాయకుడు నరేందర్ రెడ్డి అని అన్నారు.




సమస్యలపై అవగాహన లేని ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, బిజెపి ఇతర పార్టీల అభ్యర్థులు ఎన్నికలప్పుడు మాత్రమే కనబడుతారని, ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్ని అడ్డదారులైన తొక్కుతారని అలాంటి వారిని ఓడించాలని,సిపిఐ మద్దతు తో కాంగ్రెస్ అభ్యర్థి గా నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడమే లక్ష్యంగా సిపిఐ శ్రేణులతో పాటు ప్రజాసంఘాల వారంతా పట్టుదలతో పని చేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా స్థానికుడనైన నన్ను నమ్మి పట్టబద్రల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా పనిచేస్తానని సమస్యల పరిష్కారించడంలో ముందుంటానని అన్నారు.

నాపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అవి నిరాదరణ మైనవని, గత 30 సంవత్సరాలుగా లక్షలాదిమంది విద్యార్థులకు విద్యా బోధనలు అందించడంతోపాటు వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత తనదని, వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నాపై నమ్మకంతో పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల కోసం నిరుద్యోగుల కోసం మరింత ఉత్సాహంగా పనిచేసే అవకాశం కలుగుతుందని, సిపిఐ,సిపిఎం పార్టీలతో పాటు ఆయా ప్రజాసంఘాలలోని పట్టభద్రులంతా తనను గెలిపించాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, ఏ.ఐ.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు,కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్,అందె చిన్న స్వామి,ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శి కనకం సాగర్, కేశబోయిన రాము,నాయకులు శ్యామ్,వినయ్, స్వప్న, మానస,రజిత,లక్ష్మీ,సుజాత,మాధురి,సురేష్, కిరణ్, అజయ్, సాయి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):

ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశాలకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈమేరకుజిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న తెలంగాణ గిరిజనుల సంక్షేమ డిగ్రీ కళాశాల, మైనారిటీ



జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రవేశపరీక్ష కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరీక్షా నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధికారులు లావణ్య, స్వాతి, మహేష్ తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వున్న పట్టభద్రులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి)

ఓటు హక్కు వున్న పట్టభద్రు లందరూ ఓటు హక్కు వినియోగించుకుని వంద శాతం ఓటింగ్ నమోదు చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ



జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కరీంనగర్లో ఆయన మాట్లాడారు.చదువుకున్నవారు, పట్టభద్రులు ఓటు వేయడం మనోధ్వని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకుని ఆదర్శంగా నిలవాలని కోరారు. అభ్యర్థులు ఎవరూ నచ్చక పోతే నోటా కు ఓటు వేయాలి తప్ప, ఎంతో ఆత్యవసరమైతే తప్ప ఓటు హక్కును విస్మరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్, శాతవాహన, క్రాంతి, శీను, వెంకన్న, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం..

### శివరాత్రి పండుగ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞాన ప్రచారం..
### ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు..

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అక్కఅండ్ల గ్రామంలో ఈనెల 26న జరుపుకునే శివరాత్రి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని"త్రైత సిద్ధాంతం-ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భగవద్గీత జ్ఞాన ప్రచార వాహనం ద్వారా ఆదివారం అక్కఅండ్ల గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు 100 అనుబంధ గ్రంధాల ప్రచారం శివరాత్రి పండుగ పై ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు



బాణాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. శివరాత్రి పండుగ విశిష్టత గురించి తెలుపుతూ శివలింగం పైన ఉన్న మూడు విభూది రేఖలు జీవాత్మ. ఆత్మ. పరమాత్మలకు గుర్తు అని. ఆత్మను ఆరాధిస్తే. జీవుడు మోక్షం పొందుతాడు అని. అందుకే"మధ్యలో ఉండే విభూతి రేకులకు ఎర్రని బొట్టు పెడతారు. మూడు ఆత్మల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికంలో ముఖ్యమైన విషయమని చెప్పారు. శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానమును తెలియజేయడం అని అర్థం. అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి" అని అంటారు.కావున అందరు మోక్షం పొందాలి అనేదే శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. జీవితంలో ఒక సంవత్సర కాలం గడచి పోయినదని గుర్తు చేయడానికి ఈ పండుగలు వస్తున్నాయి అని అర్థం చేసుకోవాలి విలువైన సమయాన్ని. ఆయుష్షును దైవ ధ్యాసలో ఉంచాలి అనేదే ఈ పండగల అంతరార్థం. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, రామస్వామి, నరేష్, రాహుల్, అభిరామ్, సిద్దార్థ్, కుమారస్వామి, సంతోష్, ప్రియాంక, జ్యోతి, సరిత, చంద్రమ్మ, పద్మ, శ్రీదేవి, రాధిక, నక్షత్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

ఇల్లెందు:
పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెస్ట్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక సాహితి జూనియర్ కాలేజ్



లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకే ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



టేకులపల్లి, ఫిబ్రవరి 23,ప్రజాజ్యోతి : అకాల వర్షం కారణంగా టేకులపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మొక్కజొన్న, జొన్న, మిర్చి ఇతర పంటలువేసుకున్న రైతులు నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని టిఆర్ఎస్ ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు మాజీ సర్పంచ్ సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన మండల పరిధిలోని ఏ గ్రామాలలో పంట ఎంత నష్టపోయిందో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు పంటల వారిగా సర్వే చేసి, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వ్యవసాయానికి పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా విత్తనాలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిన రిత్యా తగు నష్టపరిహారం చెల్లించి, రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారు.

## ఘనంగా విగ్రహాల ప్రతిష్ట

టేకులపల్లి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి : మండలంలోని బేతంపూడి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంగణంలో ఆదివారం నాడు నవగ్రహాలు,ఆంజనేయస్వామి విగ్రహాలను శ్రీనివాసచార్యుల వేద పండితులచే ప్రత్యేక



హెూమాలు, సన్నాయి వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా విగ్రహాలను ప్రతిష్ట ఇచ్చారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## బస్సులు లేక అవస్థలు పడుతున్న ప్రయాణికులు


పాల్వంచ, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో పట్టణం కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో జనం సరిపడా బస్సులు లేక ఎదురుచూపులుఆర్టీసీ బస్టాండులన్నీ ప్రయాణికులతో




రద్దీగా కనిపిస్తున్నాయి,అరకొర బస్సులతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది,భద్రాచలం మణుగూరు,కొత్తగూడెం ప్రయాణికులు అధికం కావడంతో బస్సుల్లో నుంచి దిగివస్తున్న ప్రయాణికులు ఇందులో జాగా లేదు అని ఆర్టీసీ బస్సులపై నమ్మకం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు,బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రాణాల మీది కొస్తున్నదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం బస్సులను పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## నూకల రంగారావు మాతృమూర్తి కి నివాళులర్పించిన ఎం ల్ ఏ రాందాస్ నాయక్

పాల్వంచ, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు గారి మాతృమూర్తి రాఘవమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ వైరా ఎంఎల్ఏ రాందాస్ నాయక్, సీనియర్ నాయకులు ,అనంతరం రంగారావు,అతని కుటుంబాని పరామర్శించినారు,ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మడి నర్సయ్య వ్యాఖ్యలు సరి కాదు

ఇల్లెందు, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:
సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య చేస్తున్న వ్యాఖ్యలు సరి కాదని ఇల్లందు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సామమూర్తి పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుమ్మడి నరసయ్య ఎమ్మెల్యే ఉన్న సమయంలో ఎన్టీఆర్, వైయస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య అపాయింట్మెంట్ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యేగా ఉన్న గుమ్మడి నరసయ్య అప్పాయింట్మెంట్ విషయంలో నిబంధనలు పాటించకుండా వెళ్లారని అందుకే సీఎం రేవంత్ రెడ్డిని కలవలేకపోయారన్నారు. 25 సంవత్సరాలు ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య నియోజకవర్గం చేసిందేమి లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గం సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ తీసుకోని వెళ్తే బాగుండేదని పేర్కొన్నారు. 4.30 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం



మాజీ ఎమ్మెల్యేకు తగదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కోరం హయాంలో మూసివేసిన 21 ఇంక్లైన్ గనిని అప్పటి మంత్రి తుమ్మల సహకారంతో మరల తెరిపించిన విషయం మరచిపోవద్దని సూచించారు. అదేవిదంగా గుమ్మడి నర్సయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2 సార్లు ఇల్లందుకు బస్ డిపో వస్తే ఒకసారి మహబూబాబాద్, మరోసారి మణుగూరు వెళ్లిన విషయం వాస్తవం కదా అని ప్రశ్నించారు. గుమ్మడి నర్సయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇల్లందు ఏరియాలో 10వేలకు పైగా సింగరేణి కార్మికులు ఉండే వారని, ప్రస్తుతం ఆయన మాజీ ఎమ్మెల్యే అయ్యే సమయానికి 1200లకు కార్మికులు తగ్గారని తెలిపారు. ఎమ్మెల్యేగా గుమ్మడి నర్సయ్య నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన దాఖాలాలు లేవని, ఎమ్మెల్యేగా కోరం కనకయ్య రూ. కోట్ల నిధులతో ఎంతో అభివృద్ధి చేసిన విషయం మరచిపోవద్దని కోరారు. నిబంధనల ప్రకారం సియం అపాయింట్మెంట్ తీసుకోని ప్రజా సమస్యలు తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బోళ్ల సూర్యం, ఐఎన్టియుసి నాయకులు పడిదల నవీన్, ఇమామ్, సీనియర్ నాయకులు తాటి భిక్షం, గందె సదానందం, జాఫర్, సుదర్శన్ కోరి, ప్రసన్న కుమార్, స్వరూప, కమల తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అకాల వర్షాల దెబ్బ!

### పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి ఎకరానికి 50 వేలు రైతులకు చెల్లించాలి

### అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్

టేకులపల్లి, ఫిబ్రవరి 23,ప్రజాజ్యోతి :
అకాల వర్షాలు అన్నదాతను అదనుచూసి దెబ్బ తీస్తున్నాయి. పంట చేతికి వచ్చే సమయనికి రైతులకు తీరని నష్టం కలిగిస్తున్నాయి.
రాష్ట్రంలో అకాల వర్షాలు మార్చిలో మొదలయ్యాయి. వర్షానికి మొక్కజొన్న,మిర్చి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని ఆ పంటను సమగ్ర సర్వే నిర్వహించి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరాహారం చెల్లించాలని తడిచిపోయిన మిర్చిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) డిమాండ్ చేశారు.
ఆదివారం టేకులపల్లి మండలంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏఐకేఎంఎస్ నాయకత్వం పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్. ఏఐకేఎంఎస్ నాయకులు ఎట్టి నరసింహారావు.భూక్య హర్జ లుమాట్లాడుతూ మండలంలోని చేతికి వచ్చిన మొక్కజొన్న, మిర్చి అకాల వర్షంతో ముద్దయిందని మొక్కజొన్న పడిపోయిందని రైతు దిక్కుపోసని స్థితిలో నివ్వరపోయాడని ప్రభుత్వం రైతాంగానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం మండలంలో



205 ఎకరాలలో పంట నష్టపోయినట్లు ప్రకటించారని కానీ ఇది అధిక మోతాదులో ఉండవచ్చని సమగ్ర సర్వే ద్వారా మాత్రమే పంట నష్ట నిర్ధారణకు రావచ్చని అన్నారు. కావున ప్రభుత్వం పంట నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి వారిని ఆదుకొని భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. అతివృష్టి అనావృష్టిలతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు భూక్య నర్సింగ్ ,రైతులు పాలిత్య హరి సింగ్, పాలిత్య కిసాన్ ,రమేష్ ,కాంతారావు, జంబో,శ్రీను,లింగా,నునావత్ బాల తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి మహెూత్సవం ప్రారంభం

పాల్వంచ, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ):
పాల్వంచ లోనీ శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి వారి ఆలయము నందు శివరాత్రి



మహెూత్సవంలో భాగంగా శివ లీలా కళ్యాణం ఐదు రోజులు నిర్వహించుటకు ఆలయ కమిటీ వారు నిర్ణయం పెద్దల అనుజ్ఞ అయినది దాంట్లో భాగంగా ఉదయం గణపతి పూజ,పుణ్యాహవాచనం, ధ్వజారోహణం,సుహాసినిలచే , పసుపు కొట్టడం,తలంబ్రాలు కలపటం కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనితో ఐదు రోజుల పెళ్లి పనులు ఈరోజు నుంచి ప్రారంభమైన అని తెలియుటకు సంతోషిస్తున్నము.

## పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ ప్రక్రియ ప్రారంభం

### అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం అందజేత
### త్వరలో ఎన్నిక కానున్న నూతన కార్యవర్గం

పాల్వంచ, ఫిబ్రవరీ 23(ప్రజా జ్యోతి ):
పాల్వంచ పట్టణంలో గత నాలుగు సంవత్సరాలుగా నిర్మాణం కొనసాగి,



ఇటీవల ప్రారంభమైన పాల్వంచ ప్రెస్ క్లబ్ నూతన భవనంలో సభ్యత్వాల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు నేతృత్వంలో కమిటీ కార్యవర్గ సభ్యులు చంద్ర నరసింహారావు, ఏ. ఆబురాం, తోట రామకృష్ణ, ఎం. జగదీష్, ఎం.డి. రజాక్‌ల చేతుల మీదుగా సీనియర్ జర్నలిస్టులు తమ పాత సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోగా, పలువురు జర్నలిస్టులు కొత్తగా సభ్యత్వాన్ని పొందారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ సభ్యత్వం పొందిన ప్రతిఒక్కరూ ప్రెస్ క్లబ్ నియమనిబంధనలు పాటిస్తూ, పాత్రికేయ వృత్తిపై మరింత గౌరవం పెంపొందించే విధంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎం.డి. జైనుల్లా బుద్దిన్, వీరభద్రం, లెనిన్, ఉప్పల్, వెంగళరావు, దారా శ్రీనివాసరావు, సయ్యద్ నజీర్, సయ్యద్ అక్బర్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి

### 25న ప్లేస్ మెంట్ సెల్–టి.ఎస్.కె.సి ఆధ్వర్యంలో జాబ్ మేళా

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి
స్థానిక ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్లేస్ మెంట్ సెల్ –తెలంగాణ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో 25వతేదీ మంగళవారం నాడు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేళా మ్యాజిక్ ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించబడుతుందని వెల్లడించారు. టెక్ మహేంద్ర,జెన్ ప్యాక్ట్, ముత్తూట్ ఫైనాన్స్ ,హెచ్.డి.ఎఫ్.సి,క్యూస్ కార్ప్స్ లిమిటెడ్,హె.చ్.ఆర్.హెచ్ సర్వీసెస్ నెక్స్ట్‌లిమిటెడ్,2050హెల్త్ కేర్ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు.ఐ.టి సర్వీసెస్, బ్యాంకింగ్,బి.పి.ఓ విభాగాలలో, ఉద్యోగాలకోసం ఈమేళా నిర్వహించబడుతుందని తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతోపాటు, 2021నుండి,2025 వార్షిక విద్యా సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు.అభ్యర్థులు రెజ్యూమ్ కాపీ, సర్టిఫికెట్స్ జిరాక్సుకాపీలు,2 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలని సూచించారు.ఇతర వివరాల కోసం 9441939579,9618896949 నెంబర్ల ద్వారా సంప్రదించాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి మరియు ఆరు,ఏడు, ఎనిమిదవ



తొమ్మిది తరగతులలో మిగిలిన సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు ప్రశాంతంగా జరిగింది. కేసీఆర్ కాలనీకి ఎదురుగా ఉన్న గాయత్రీ బిల్డింగ్ లో ఉన్న గిరిజన ప్రతిభా పాఠశాలలో కేటాయించిన కేంద్రంలో ఉదయం పది గంటల నుండి తల్లిదండ్రులు తమ పిల్లలతో చేరుకున్నారు. తల్లిదండ్రులకు, తగిన ఏర్పాట్లు చేసి విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షకు అనుమతించారు. 352 మంది విద్యార్థులను కేటాయించగా 340 మంది హాజరు అయ్యారని మొత్తం 97% హాజరు శాతం నమోదయ్యిందని కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు.

## సత్తెమ్మ తల్లి పూజలో పాల్గొన్న డాక్టర్ మట్టా

సత్తుపల్లి ఫిబ్రవరి23 ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గుట్ట సత్తెమ్మ తల్లి తిరునాళ్ళ మహెూత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట



అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలులో ఆయన పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సత్కరించారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవపేతంగా సోమలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహెూత్సవం..

### హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి

తల్లాడ, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి న్యూస్ ):
తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ట మహెూత్సవం, ధ్వజస్తంభ వేడుక





ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి సత్కరించారు. తొలుత ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలను గ్రామస్తులందరూ పండగ వాతావరణం జరుపుకున్నారు. ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తున్న సమయంలో గ్రామస్తులు స్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఆడబిడ్డలు, బంధుమిత్రులు అందరూ హాజరు కావడం ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు గుర్రం శ్రీనివాసరావు, వద్దే రామారావు, కటికి కిరణ్, ఏరువా గోపాలరావు, జిల్లా యువజన నాయకులు ఆడప అనిల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



# సుందరగిరి శివాలయంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట..

**భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు...**

**ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యమైన భక్తులకు ఘన సన్మానం...**

చిగురుమామిడి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ఎంతో ప్రాముఖ్యత కలిగిన పురాతన శివాలయంలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ట





కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు .ప్రముఖ సామాజికవేత్త రిటైర్డ్ సివిల్ ఇంజనీర్ జేరిపోతుల బాలచందర్ జయశ్రీ కుటుంబ సభ్యులు వితరణ చేసిన ధ్వజస్తంభాన్ని వైభవంగా ప్రతిష్టించారు. రిటైర్డ్ టీచర్ చీకోటి రమణయ్య కుమారుడు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ చీకోటి శ్రీనివాస్ దాదాపు 25వేల రూపాయల విలువచేసే శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను అందజేశారు. బెడిగం రమేష్,శ్రీమూర్తి సమ్మయ్యలు అందజేసిన విగ్రహాలను ప్రతిష్టించారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యులైన వారిని ఆలయ నిర్వాహకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. రాబోయే మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,చికోటి రమణయ్యసత్యవతి, మాజీఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్ రెడ్డి,పత్తెం రాయమల్లు,తులాయిల కనకయ్య,బాకంపెద్ద అంజయ్య, బాకం చిన్నఅంజయ్య, శ్రీమూర్తి సమ్మయ్య, పత్రి రాజు, రామోజు కృష్ణమాచారి, శ్రీరామోజు రాజ్ కుమార్,గందే సంపత్, మాడిశెట్టి అంజనేయులు,కాపటి రాజయ్య,భద్రయ్య,పత్తెం శ్రీనివాస్,బాకం సంతోష్,బాకం ఆధర్ష్,కేంశంట్టి శంకరయ్య,కక్కెర్ల రాజయ్య గౌడ్,లక్ష్మి,కేంశెట్టి సమ్మయ్య,మేస్త్రి గంగు కుమార్,జెరుపొతుల శీనువాస్,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## స్నేహితుల ఆత్మీయ కలయిక

**- పరిగి నెంబర్ వన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు**

పరిగి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):

పరిగి 1994-95 టెన్త్ క్లాస్ బ్యాచ్ మిత్రులు అందరూ ఆదివారం శంషాబాద్ ఫామ్ హౌస్ లో కలిసి గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నారు. చిన్ననాటి మిత్రులు కలిసి ఉ





ల్లాసంగా గడిపి తమ తమ సాధక బాధకాలను ఒకరికొకరు పంచుకున్నారు. మృతిచెందిన కొందరు తోటి మిత్రులకు మౌనం పాటించి సంతాపం తెలిపారు. పూర్వపు మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. ఇలాంటి కలయికలు మరెన్నో జరగాలని కోరుకున్నారు.

## అంకిత సంస్థ ఆధ్వర్యంలో వన భోజనాలు

**- పోలేపల్లి గ్రామంలో ఘనంగా వన భోజనాలు**

**- హాజరైన అంకిత సంస్థ డైరెక్టర్ నవీన్ కుమార్**

పరిగి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):

అంకిత స్వచ్ఛంధ సంస్థ వికారాబాద్ జిల్లా టీం ఆధ్వర్యంలో ఆదివారం పోలేపల్లి





గ్రామంలో "వన భోజనాలు" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి అంకిత సంస్థ డైరెక్టర్లు నవీన్ కుమార్, మల్లారెడ్డి స్టేట్ కోఆర్డినేటర్ డానియల్, పరిగి మాజీ జెడ్పిటిసి సభ్యులు పి చంద్రయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిబ్బందితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, టీం సభ్యులందరూ ఇలాగే కలిసిమెలిసి పనిచేస్తూ కార్మికుల అందరితో కలిసి మెలిసి ఉండాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. అనంతరం అందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, మహబూబ్నగర్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్లు అంజద్, బషీర్, సంస్థ ప్రతినిధులు వెంకటయ్య, అనంత్ కుమార్, సాయి తేజ, రవితేజ, విజయలక్ష్మి, అర్చన, కృష్ణయ్య గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి అంతారం తాండాలోని భూకైలాస్ జాతర ఉత్సవాలు

**-గర్భగుడిపై భారీ మహా శివుని విగ్రహం కనువిందు చేస్తుంది.**

**-24 నుంచి 28 వరకు జాతర ఉత్సవాల నిర్వహణ -పలు దేవతామూర్తుల మహా దర్శనం**

**-ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్న వ్యవస్థాపకులు వాసు పవార్ నాయక్**

తాండూరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం తండాలో వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానం ఎత్తు ప్రసిద్ధిగాంచిందిగా కొనసాగుతుంది. అత్యద్భుతంగా తీర్చిదిద్దిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. నాలుగు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలు భక్తులకు కలిగిస్తుంది. 24 సోమవారం నుంచి భూకైలాస్ దేవ స్థానంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ నిర్వహకుడు వాసు పవర్ నాయక్ వెల్లడించారు. ప్రతిఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈసారి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఆలయ వ్యవ స్థాపకులు. భూకైలాస్ ట్రస్ట్ చైర్మన్ వాసుపవార్ నాయక్ భారీగా ఏర్పాట్లు వెల్లడించారు.

పుణ్యాహవాచనం, అంగురారోపణ, మండపా రాదన, యాగశాల ప్రవేశం, లక్ష్మీ గణపతి హెూమం, 26న మహా శివారాత్రి సందర్భంగా బ్రహ్మ ముహూర్తములో జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, కుంకుమార్చన, రుద్ర హెూమం, అమ్మవారికి భోనాలు, సాయంత్రం భజన, నాటక ప్రదర్శనల కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. 27న శివ పార్వతుల పల్లకిసేవ, కల్యాణోత్స వంజయాధి హెూమం, పూర్ణాహుతి కార్యక్రమా లు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు 28న ముగుస్తాయని వాసు నాయక్ పవార్



పేర్కొన్నారు. 2012నుంచి శివరాత్రి పర్వదినాన భూకై లాస్ లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మొదటి సారిగా ప్రారంభించినట్లు వాసు నాయక్ గుర్తు చేశారు. దాయంలో వెలిసిన వెలిసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయం భూలోక కైలాసంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో 6డుగులు శివుని విగ్రహంతో పాటు 40 అడుగుల ఆంజనేయస్వామి, కాలభైరవుడు, వీరభద్రుడు, నందీశ్వరుడు, ఈశ్వరుడు, సిద్ధి వినాయక, వినాయక విగ్రహాలు ప్రతిష్టించారు. జననల నుంచి మరణం వరకు శివరుద్రుడి రూపంలో అద్భుతంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భూ కైలాస్ లో మరో విశిష్టత ఉంది. ఇక్కడ ఆలయం నిర్మించిన నాటి నుంచి నిరంతరంగా మండే అగ్ని గుండాన్ని కూడా ఏర్పాటు చేశారు. దేశం లో ఎక్కడా లేని విధంగా నీటి మార్గాన 12శివలింగాలను దర్శించుకుంటూ మహాశివుని దర్శనం కల్పించే ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆలయంలోని శివుని చుట్టూ రావణుడు మహా శివుని మధ్య ఉన్న భక్తి తెలిసేలా విగ్రహాలను ఏర్పాటు చేయడం విశిష్టత ఏర్పడింది. అంతే కాకుండా 65 అడుగుల మహా శివుని చుట్టూ శ్రీమహావిష్ణువు, దత్తాత్రేయస్వామి, సుబ్రమణ్యే శ్వర స్వామి, బ్రహ్మ, సరస్వతి, శ్రీరాముడు, సీత, లక్ష్మణుల విగ్రహాలతో పాటు అర్ధనారీశ్వరుడు.

## వందశాతం పంచాయితీ పన్నుల వసూలు లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎక్కువగా ఇంటి పన్నులు చెల్లించని గ్రామాలు, మండలాలను గుర్తించి అవసరమైతే స్పెషల్? టీమ్స్? ఏర్పాటు చేయనున్నారు. మార్చి 2వ వారం వరకు అధిక మొత్తంలో కలెక్షన్లు ఉన్న చోట మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీలు, ఎంపీవోలు టీమ్గా వెళ్లి కలెక్షన్ చేస్తారు. పన్నులు చెల్లించటం ద్వారానే గ్రామాల్లో వీధి దీపాలు (స్ట్రీట్? లైట్లు) శానిటేషన్ను సక్రమంగా చేపట్టడానికి వీలుంటుందని ప్రజలకు తెలియజేస్తూ పూర్తిస్థాయిలో పన్నులు చేయటానికి కార్యాచరణ రెడీ చేస్తున్నారు. జిల్లాలో 535 గ్రామ పంచాయతీల్లో 2024-25 ఆర్థిక ఏడాదిలో ఇంటి పన్నులు చెల్లించాల్సింది రూ. 7.97 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ. 6. 17 లక్షలు మాత్రమే వసూల్ అయ్యాయి. నాన్ ట్యాక్స్ల కింద రూ. 2.71 కోట్లకు రూ. 2 కోట్లు వచ్చాయి. ఇంటి పన్నులు, ఇతర ట్యాక్స్లు కలిపి ఇప్పటి వరకు మొత్తం రూ. 8 .19 కోట్లు కలెక్ట్ అయ్యాయి. ఆర్థిక ఏడాది మరో 45 రోజులే మిగిలి ఉండటంతో మిగతా ట్యాక్స్ వసూలుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే స్పెషల్టీమ్స్ఏర్పాటు చేసి 100 శాతం పన్నులు వసూళ్లు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్

## హత్యకు కారణం భూ తగాదాలే

మొదటిపేజీ తరువాయి..

జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగా విమర్శలు చేశారు. ఇది వాస్తవం కాదని బీఆర్ఎస్ పార్టీ ఖండించినా కూడా రాజకీయంగా చిచ్చు రేపింది. ఈ హత్య కేసును పోలీసులు ఛేదించారు. భూవివాదం వల్లే హత్య జరిగినట్లు పోలీసుల నిర్ధారణ చేశారు. ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ కాగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే కేసు వివరాలు వెల్లడించారు. హత్య కేసులో రేణికుంట్ల సంజీవ్, పింగిలి సీమంత్, మోరె కుమార్, కొత్తూరి కిరణ్, రేణికుంట్ల కొమురయ్య, దాసరి కృష్ణ, రేణిగుంట్ల సాంబయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. కొత్త హరిబాబు, పుల్ల నరేష్, పుల్ల సురేష్ పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి 2 కత్తులు, 2 రాడ్లు, 5 బైక్లు, 7 సెల్ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు కలిసి హత్య చేయగా.. ఇద్దరు రెక్కీలో పాల్గొన్నారు. హత్యతో సంబంధం ఉన్న వారందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తామని ఎస్పీ కిరణ్ ఖారే వెల్లడించారు. ఎకరం భూమి వివాదమే హత్యకు దారితీసిందని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎకరం భూమికి సంబంధించి ఏ1 నిందితుడైన రేణిగుంట్ల సంజీవ్కు, రాజలింగమూర్తికి చాలా రోజుల నుంచి గొడవ నడుస్తోందన్నారు. ఇందులో కొంత భాగం తన పేర రాయించుకున్నాడంటూ రాజలింగమూర్తిపై సంజీవ్ కక్ష్య పెంచుకుని హత మార్చాలని నిర్ణయించుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందుకోసం తన బంధువుల సాయం కూడా తీసుకున్నాడని జిల్లా ఎస్పీ తెలిపారు. పక్కా పథకం ప్రకారం ఈ హత్య జరిగిందన్నారు. సంజీవ్ ఇతర నిందితులు వరంగల్ కాశీబుగ్గ ప్రాంతంలో రెండు కత్తులు, ఓ రాడ్ కొనుగోలు చేశారు. ఈ నెల 19న రాత్రి రాజలింగమూర్తిని దారికాచి అడ్డగించి కళ్లల్లో కారం చల్లి దారుణంగా హతమార్చారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు సహా మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు చెప్పారు. భూ వివాదాలు సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని భూపాలపల్లికి చెందిన మృతుడు రాజలింగమూర్తి (47) అప్పట్లో కేసు వేశారు. రాజలింగమూర్తి భార్య మాజీ కౌన్సిలర్. ఆమె 2019లో జరిగిన పురపాలక ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి బీఆర్ఎస్ తరఫున కౌన్సిలర్గా గెలుపొందారు. కొద్ది నెలల తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించారు. దీంతో ఆయన హత్యకు ఏమైనా రాజకీయ కుట్ర ఉందా అనే చర్చ సైతం జరిగింది. అయితే పోలీసుల విచారణలో భూ తగాదాలతోనే హత్య జరిగినట్లు తేలింది.

## సహాయక చర్యలకు ఆటంకం

మొదటిపేజీ తరువాయి..

అక్కడి మరో రెండు కిలోమీటర్ల దూరంలో 8 మంది కార్మికులు ఉన్నారని భావిస్తున్నారు. ఆ రెండు కిలోమీటర్లు మొత్తం నీరు, బురదతో నిండిపోయింది. దీంతో నీటిని బయటికి పంపించాకే సహాయచర్యలకు అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. 8 మంది కార్మికుల ప్రాణాలు రక్షించడానికి పైనుండి, సైడ్ నుండి డ్రిల్లింగ్ చేయాలని చూస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం తీసుకుంటామన్నారు. నేవీ సిబ్బందిని తీసుకువస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో బురద,నీరు ఉండడంతో కొంత ఆటంకాలు కలుగుతున్నాయన్నారు. మరోవైపు హై టెక్నాలజీ మిషనరీ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. నీరు, బురద తోడేసే పనులు సాగుతున్నాయని సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నారని జూపల్లి తెలిపారు. సహాయక బృందాలు టన్నెల్ బోర్ మిషన్కు చేరువగా వెళ్లాయని వివరించారు. రెస్క్యూ టీమ్లు రాత్రి నుంచి నిరంతరాయంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. లోపల చిక్కుకున్న కార్మికుల నుంచి ఎలాంటి శబ్దాలు రావట్లేదని తెలిపారు. 8మందిని ప్రాణాలతో తీసుకువచ్చేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సైతం టన్నెల్ ప్రమాద సహాయక చర్యలపై సమీక్షించారు. రంగంలో శిథిలాలు 23 నుంచి 25 అడుగుల మేర ఉన్నాయి. కేవలం నాలుగైదు అడుగుల మేర పైభాగం మిగిలి ఉంది. పరిస్థితి ఏంటనేది ఇప్పుడే చెప్పలేం. కానీ ఓ ఆశతో ఉన్నాం. ఘటన జరిగిన తీరు చాలా ఆందోళనకరం. బతికే అవకాశాలు ఆశాజనకంగా లేవు. రెస్క్యూ సిబ్బంది వారి పేర్లను పిలిచినప్పటికీ అటు వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. దాదాపు 100 అడుగుల దగ్గరకు సిబ్బంది చేరుకున్నారు. ఏ యంత్రాన్ని లోపలికి తీసుకెళ్లే పరిస్థితి లేదు. సొరంగంలో ఘటన చాలా తీవ్రంగా జరిగింది. లోపలికి వెళ్లిన తర్వాత నాకు ఏమనిపించిందంటే బయటకు వచ్చిన 42 మంది కార్మికులు చాలా అదృష్టవంతులు అని. బయటకు వచ్చిన కార్మికులు ఈదుకుంటూ వచ్చారు. ఎన్డీఆర్ఎఫ్, డిఫెన్స్ సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. నేవీ బృందాలు వస్తున్నాయి. మేము ఏ తరహా ప్రయత్నాన్ని వదులుకోవాలని అనుకోవట్లేదని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు. ఆరు నియోజకవర్గాల్లో 3 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు.. 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు.. నాలుగు దశాబ్దాల కాలంగా ముందుకు సాగడం లేదు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. దీంతో సుమారు ఐదేళ్ల తర్వాత టన్నెల్ పనులు ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. అంతలోనే అనుకోని ప్రమాదం జరిగింది.. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్గొండ జిల్లాకు నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైన పని. అందుకే టన్నెల్ ద్వారా నీటిని తరలించాని నిర్ణయించారు. ఆయకట్టుకు సాగునీటిని మళ్లించేందుకు నిర్మిస్తున్న ఎస్ఎల్బీసీ సొరంగం దేశంలోనే అతి పెద్దది. ఈ టన్నెల్ నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట దగ్గర మొదలై.. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి దగ్గర పూర్తవుతుంది. శ్రీశైలం నీటిమట్టం 826 అడుగుల నుంచి నీటిని మళ్లించేలా.. నాలుగువేల క్యూసెక్కుల సామర్థ్యంతో 43.93 కిలో మీటర్ల దూరం టన్నెల్ బోరింగ్ మిషన్తో సొరంగం తవ్వుతున్నారు. దీనిద్వారా వచ్చిన నీటిని డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో నింపాలి. శ్రీశైలం వైపు నుంచి చేపట్టిన ఇన్లెట్ సొరంగం 13.97 కిలోమీటర్ల తవ్వకం పని పూర్తయింది. నీళ్లు బయటకు వచ్చే ఔట్లెట్ వైపు నుంచి 20.4 కి.మీ. దూరం తవ్వారు. మొత్తమ్మీద మరో 9.6 కి.మీ. మేర సొరంగం ఇంకా తవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో నాగర్కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది.

## కొత్త లిక్కర్ బ్రాండ్లకు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సెల్ఫ్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ ప్రకటనలో తెలిపింది. అయితే.. నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వనున్నారు. ఇదిలాఉంటే.. గతంలో తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తులను అమ్మకోవడానికి టీజీ బీసీఎల్అనుమతులు ఇవ్వడం జరిగింది. అనుమతులు పొందిన సోమ్ డిస్టిలరీస్ పై పలు ఆరోపణలు రావడంతో ఈ కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. సోమ్ డిస్టిలరీస్ పై వచ్చిన ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే.

## 25 ఏళ్ల అనంతరం బాల్య మిత్రుల సందడి

**-ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**-పదవ తరగతి విద్యార్థి దశను గుర్తిచేసుకున్న స్టూడెంట్స్**

తాండూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :-

తాండూరు పట్టణంలోని సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 25 ఏండ్ల అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో సందడి చేశారు. సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో విద్యను అభ్యసించిన ఆనాటి విద్యార్థులు దేశంలోనే పలు ప్రాంతాలలో స్థిరపడి వివిధ







హెూదాలలో ఉన్న విద్యార్థుల కలయికలో పండుగను తలపించే సందడి కనిపించింది. నాటి ఉపాధ్యాయుల మధ్య చిన్ననాటి స్నేహపూరిత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరికొకరు సంతోషం వ్యక్తం చేసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని 25 ఏళు కావడంతో సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ చేసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని పలువురు పూర్వ విద్యార్థులు గుర్తు చేశారు. అప్పటి గురువులతో కలిసి ఆనందంగా గడపడం ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై, విశాఖపట్నం, ముంబాయి కోల్ కత్తా,తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 65 మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన వేదికపై చిలిపి చేష్టలను జ్ఞాపకం చేసుకున్నారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి వివరమున పొందిన ఉపాధ్యాయులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ లో వన్డే టోర్నమెట్ సుభాష్ ఆధ్వర్యం లో నిర్వహణ

మోమిన్ పేట్. ఫిబ్రవరి 23. ప్రజా జ్యోతి

మోమిన్ పేట్ మండల కేంద్రంలో వన్డే టోర్నమెంట్ సుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు గెలిచిన జట్టుకు బహుమతులు సుభాష్ వేమారెడ్డి తో కలిసి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగ జేస్తాయని శారీరక ధృత్వం కలుగుతాయని విద్యార్థులలో కలిగి యున్న ప్రతిభను కలుగ జేస్తాయని ఆయన అన్నారు ఈ కార్య క్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ టోర్నమెంట్ స్పాన్సర్ మహేష్ సీనియర్ నాయకులు బాబు వేమా రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967